RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 06 అక్టోంబర్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:110

## ఫామ్-6 మార్పులు.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాహుల్ గాంధీ ఆరోపణలు..




కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫామ్-6లో మార్పులను జ్ఞానేశ్ కుమార్ చట్టవిరుద్ధంగా, బీజేపీకి అనుకూలంగా ఏకపక్షంగా చేశారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేయడంతో రాహుల్ గాంధీ స్పందించారు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన ఫామ్-6లో చేసిన మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. 'మార్చిన ఫామ్-6లో ఏదీ మేం ఆమోదించలేదు. ఎవరు మార్చారో రికార్డులు వచ్చిన తర్వాత చూడాలనుకుంటున్నాం' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఫామ్-6ను ఎవరి అనుమతితో మార్చారో తెలుసుకునేందుకు సంబంధిత రికార్డులను కోర్టు కోరింది

సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు చేశారు. ఫామ్-6ను ఆయన చట్టవిరుద్ధంగా, ఏకపక్షంగా మార్చారని ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ తన పదవిని దుర్వినియోగం చేసి బీజేపీకి ప్రయోజనం కలిగించేలా వ్యవహరిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారంలో భాగమైన వారందరినీ బాధ్యులను చేస్తామని ఆయన పేర్కొన్నారు

మరోవైపు, ముగ్గురు ఎన్నికల కమిషనర్ల సమ్మతి లేకుండా ఎన్నికల సంఘంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారన్న పిటిషన్లపై సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో తీసుకున్నవా, లేక ఒక్క సీఈసీ మాత్రమే నిర్ణయించారా అనే వివరాలను కోర్టు కోరింది.

## వైద్య రంగంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్.. మెదడు రహస్యాలను ఛేదించిన 'ఆప్టోజెనెటిక్స్

**వైద్యశాస్త్రంలో 2026 నోబెల్ బహుమతి ముగ్గురికి సంయుక్తంగా ప్రకటన**

**కార్ల్ డీస్సెరొత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాజెల్‌లను వరించిన పురస్కారం**

**ఆప్టోజెనెటిక్స్ అనే టెక్నిక్‌ను అభివృద్ధి చేసినందుకు ఈ గౌరవం**

**కాంతిని ఉపయోగించి మెదడులోని**

**నరాల కణాలను నియంత్రించడం దీని ప్రత్యేకత**

**జ్ఞాపకాలు, భావోద్వేగాలను అర్థం చేసుకోవడంలో ఈ ఆవిష్కరణ ఒక మైలురాయి**

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ పురస్కారాల ప్రకటన ప్రారంభ మైంది. 2026 సంవత్సరానికి గాను వైద్యశాస్త్రంలో (ఫిజియాలజీ/మెడిసిన్) ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు. అమెరికాకు చెందిన కార్ల్ డీస్సెరొత్ (స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ), జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్ (హంబోల్ట్ యూనివర్సిటీ), జార్జ్ నాజెల్ (వుర్జ్‌బర్గ్ యూనివర్సిటీ) ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. 'కాంతి ఆధారిత అయాన్ చానెళ్లు, ఆప్టోజెనెటిక్స్'పై వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు గాను నోబెల్ కమిటీ వారిని ఎంపిక చేసినట్లు సోమవారం ప్రకటిం చింది. ఈ ఆవిష్కరణ న్యూరోసైన్స్ (నాడీశాస్త్రం) రంగంలో ఒక కొత్త శకానికి నాంది పలికింది.

మన మెదడు జ్ఞాపకాలను, భావోద్వేగాలను, ప్రవర్తనలను ఎలా నియంత్రిస్తుందనేది ఎన్నో శతాబ్దాలుగా ఒక పెద్ద మిస్టరీ. 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు మెదడులోని ఏయే ప్రాంతాలు ఏయే పనులను ప్రభావితం చేస్తాయో పరిశోధించడం మొదలుపెట్టారు. కానీ, అప్పటి పద్ధతులతో కచ్చితమైన కారణాలను నిర్ధారించడం సాధ్యపడలేదు. వారి వద్ద ఉన్న మెదడు చిత్రం, ఎన్నో ప్రశ్నలతో, ఖాళీలతో నిండిన ఒక చిత్తుపటంగానే మిగిలిపోయింది. అయితే, ఆప్టోజెనెటిక్స్ రాకతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. "ఒకప్పుడు కల అనుకున్న మెదడును మ్యాపింగ్ చేసే అవకాశాన్ని ఆప్టోజెనెటిక్స్ సాకారం చేసింది" అని నోబెల్ కమిటీ ఛైర్మన్ పెర్ స్వెన్నింగ్‌సన్ వ్యాఖ్యానించారు.

ఈ అద్భుత ఆవిష్కరణకు పునాది వేసింది




పీటర్ హెగెమాన్ జిజ్ఞాస. 'క్లామిడోమోనాస్' అనే ఒకే కణం కలిగిన నాచు (ఆల్గే) కాంతి ఉన్నవైపు ఎలా ఈదగలుగుతోందని ఆయన ఆలోచించారు. 2000ల ప్రారంభంలో, ఆయన తన సహచరుడు జార్జ్ నాజెల్‌తో కలిసి ఆ నాచు కణం ఉపరితలంపై 'ఛానెల్‌రోడోప్సిన్' అనే ఒక ప్రత్యేకమైన ప్రొటీన్‌ను కనుగొన్నారు. దీనిపై నీలి రంగు కాంతి పడినప్పుడు, ఆ ప్రొటీన్‌లో ఒక మార్గం (ఛానెల్) తెరుచుకుని, అయాన్లు కణం లోపలికి ప్రవహించి ఒక విద్యుత్ సంకేతాన్ని సృష్టిస్తాయని వారు గుర్తించారు. ఈ ప్రొటీన్‌ను ఏ కణంలో ప్రవేశపెట్టినా, ఆ కణం కాంతికి స్పందించేలా మారుతుందని నిరూపించారు.

ఈ పరిశోధనను కార్ల్ డీస్సెరొత్ మరో స్థాయికి తీసుకెళ్లారు. ఆయన ఛానెల్‌రోడోప్సిన్ జన్యువును ఎలుకల మెదడులోని నరాల కణాలలోకి ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వాటిపై నీలి కాంతిని ప్రసరింపజేసి, నరాల సంకేతాలను విజయవంతంగా ప్రేరేపించగలిగారు. 2005లో ఆయన ఈ ప్రయోగాన్ని ప్రచురించగా, రెండేళ్ల తర్వాత 2007లో బతికున్న ఎలుకల మెదడులో ఈ 'కాంతి ఆధారిత స్విచ్' పనిచేసేలా చేసి సంచలనం సృష్టించారు.

ప్రస్తుతం 'ఆప్టోజెనెటిక్స్' అని పిలుస్తున్న ఈ పద్ధతి ప్రపంచవ్యాప్తంగా వేగంగా ప్రాచుర్యం పొందింది. దీనిని ఉపయోగించి పరిశోధకులు నిర్దిష్ట జ్ఞాపకాలు, భయం, ఆనందం వంటి భావోద్వేగాలు, ప్రవర్తనలను నియంత్రించే నాడీ వలయాలను (న్యూరల్ సర్క్యూట్స్) ఛేదిస్తున్నారు. ఇది మానసిక, నాడీ సంబంధిత వ్యాధులపై మన అవగాహనను పెంచుతోంది. వైద్య రంగంలో, దృష్టి లోపం ఉన్నవారికి తిరిగి చూపును అందించే ప్రయత్నాలలో ఈ పద్ధతిపై ప్రయోగాలు జరుగుతున్నాయి.

ఆప్టోజెనెటిక్స్ ఆవిష్కరణ మన మెదడుపై ఉన్న అవగాహనను సమూలంగా మార్చేసింది. ఈ సాంకేతికత సాయంతో ప్రతిరోజూ కొత్త ఆవిష్కరణలు వెలుగులోకి వస్తూ, మానవాళి ముందున్న అతిపెద్ద రహస్యాలలో ఒకటైన మన మెదడు పనితీరును అర్థం చేసుకోవడానికి మార్గం సుగమం చేస్తున్నాయి.

## గడ్డం వెంకటస్వామికి నేతల ఘననివాలి



కాక గడ్డం వెంకటస్వామి 97వ జయంతి సందర్భంగా సోమవారం ఉత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు వెంకట వివేక్ స్వామి , మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాజీ పీసీసీ ప్రెసిడెంట్ కేశవరావు , మాజీ మంత్రులు జానా రెడ్డి , గడ్డం వినోద్ మరియు అంజన్ కుమార్ యాదవ్ మరియు ముఖ్య నేతలు వెంకట స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు





అర్పించారు. రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో మరియు ట్యాంక్ బండి పై కాక విగ్రహానికి పూలను మాలలు వేసి కాకా వెంకట స్వామిని సేవలను గుర్తు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఖమ్మం 57వ డివిజన్ నుండి రఫీదా ముస్తఫా మాజీ కార్పొరేటర్ మరియు ఎండి జమీల్ ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా 2014 నుండి 2026 వరకు మళ్లీ ఆయనే

**పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా**

**మళ్లీ నియమాకమైన మల్లన్న గారి దుర్గారెడ్డి**



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 05 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా :** 2014 నుండి ఇప్పటివరకు, కాంగ్రెస్ పార్టీ నుండి, మండల అధ్యక్షుడిగా టికెట్ రావడం అంటే, అది చిన్న విషయం కాదు, అది ప్రజలు ఇచ్చిన నమ్మకం, పార్టీ ఇచ్చిన గౌరవం, 2014లో దేశం మొత్తం ఒక ప్రభంజనం వచ్చినప్పుడు కూడా, మన కాంగ్రెస్ పార్టీ జెండాను, మండల స్థాయిలో నిలబెట్టిన ఘనత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డిది, అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న, ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడ్డారు, "అధ్యక్షుడి గొప్ప పనులు" కార్యకర్తలను కాపాడుకున్నారు, 2014 తర్వాత చాలామంది పార్టీని వదిలి వెళ్లిపోయిన, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, ప్రతి గ్రామాన్ని తిరిగి, ప్రతి కార్యకర్తలను కలిసి, కాంగ్రెస్ పార్టీని మండలంలో మళ్లీ, బలోపేతం చేశారు, బూత్ లెవెల్ నుండి,మండల్ లెవెల్ వరకు, పార్టీ కమిటీలను బలంగా తయారు చేశారు, "ప్రజల కోసం పోరాటం" రైతు రుణమాఫీ నుండి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత ప్రజా ఆరోగ్యం వరకు, సెంట్రల్ లో స్టేట్లో, ఎవరు అధికారంలో ఉన్న, ప్రజల హక్కుల కోసం, పట్టు బట్టి పోరాడింది, అయనే, ప్రతి ధర్నాలోనూ ముందుండి నిలిచింది, మన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డి, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికై, మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్ అందుకోవడం, పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఎంతో ఉత్సాహాన్ని నిలిపిందని చెప్పుకోవచ్చు

## 'మా అనుమతి లేదు'.. ఫారమ్-6పై సుప్రీంకోర్టు షాకింగ్ కామెంట్స్

**ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటామన్న సీజేఐ**

**రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ ఉంటుందని వెల్లడి**

**ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టీకరణ**

**'సర్' కోసం అదనపు డిక్లరేషన్ మాత్రమే చేర్చామని వెల్లడి**

కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు.



ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది.

ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా? అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గత 10 నెలల్లో 'సర్'కు సంబంధించిన నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ఇటీవల ఓ కథనం వెలువడిన విషయం తెలిసిందే.

ప్రజాబలం

06 అక్టోంబర్ 2026 మంగళవారం

# వేగంగా తగ్గిపోతున్న యువ జనాభా

ప్రపంచంలోనే అత్యధిక యువజనాభా కలిగిన దేశంగా పేరుగాంచిన భారత్‌లో ఇప్పుడు జననాల రేటు భారీగా తగ్గిపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒకప్పుడు వేగంగా పెరిగిన జనాభా ఇప్పుడు క్రమంగా క్షీణించడం వైపు అడుగులు వేస్తోంది. తాజా నివేదికల ప్రకారం దేశంలో జననాలు గణనీయంగా పడిపోగా, సంతానోత్పత్తి రేటు కూడా 1.9కి పడిపోయింది. రాబోయే రోజుల్లో యూరప్, తూర్పు ఆసియా దేశాల మాదిరిగా భారత్ కూడా వృద్ధాప్య జనాభా సమస్యను ఎదుర్కొనే దిశగా మారుతుందా అనే దానిపై ఇప్పుడు ఆందోళన వ్యక్తమవుతోంది జనాభా పెరుగుదల నుంచి క్షీణత వైపు మలుపు: దశాబ్దాల పాటు జనాభా విస్ఫోటనం గురించి చర్చించుకున్న మన దేశం, ఇప్పుడు సరిగ్గా వ్యతిరేకమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. 2023 నాటికి దేశంలో జననాల సంఖ్య ఏకంగా 1974 నాటి స్థాయికి పడిపోవడం గమనార్హం. జనాభా స్థిరత్వానికి లేదా వృద్ధికి కనీసం 2.1 సంతానోత్పత్తి రేటు అవసరం కాగా, ప్రస్తుతం అది 1.9కి చేరింది. ఈ గణాంకాలు భవిష్యత్తులో దేశ జనాభా స్వరూపంలో రాబోతున్న పెను మార్పులకు స్పష్టమైన సంకేతాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నింటికీ మన దేశమే అతిపెద్ద శ్రామిక శక్తిని అందిస్తుందని గర్వంగా చెప్పుకునేవాళ్లం. కానీ, సంతానోత్పత్తి రేటు ఇలాగే పడిపోతూ వస్తే, రాబోయే కొన్ని దశాబ్దాల్లో మనకు యువ ఉద్యోగుల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఒకప్పుడు దేశ అభివృద్ధికి ప్రధాన బలముగా మారిన 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' క్రమంగా ముగింపు దశకు చేరుకుని, వృద్ధుల సంఖ్య పెరిగే 'డెమోగ్రాఫిక్ ట్రాన్సిషన్' వైపు భారత్ వేగంగా పయనిస్తోంది. స్థిరపడిన తర్వాతే పెళ్లి చేసుకోవాలనుకుంటారు కొంత మంది. స్థిరపడేసరికి వయసయిపోతుంది. ఇలాంటి సమస్య దేశానికి వస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడు భారత్ అలాంటి పరిస్థితులోకి వెళ్తోంది. దేశం ఇప్పటికి అభివృద్ధి చెందుతున్న దేశమే. 2047కి అభివృద్ధి చెందిన దేశంగా మారాలని టార్గెట్ పెట్టుకున్నారు. అప్పటికి ఆ లక్ష్యం సాధించినా దేశం మాత్రం వృద్ధాప్యంలోకి వెళ్లబోతోంది.దక్షిణాదికి చెందిన ముఖ్యమంత్రులు, ముఖ్య నాయకులు ఎక్కువ మంది పిల్లల్ని కనండి.. జనాభాను పెంచండి అని చేసిన ప్రకటనలను చూసి సోషల్ మీడియాలో, సాధారణ చర్చల్లో చాలా మంది తేలిగ్గా నవ్వుకున్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వేధిస్తున్న ప్రస్తుత కాలంలో మళ్లీ పిల్లల్ని కనమని చెప్పడమేమిటంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కానీ, ఆ నాయకుల మాటల్లో కేవలం రాజకీయ స్వార్థం మాత్రమే కాదు.. భవిష్యత్ భారతదేశాన్ని ముంచెత్తబోతున్న ఒక పెను జనాభా సంక్షోభం తాలూకు ఆందోళన కూడా దాగి ఉందన్న కఠిన వాస్తవాన్ని ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ తాజా నివేదిక కళ్లకు కట్టింది.భారత్‌లో సంతానోత్పత్తి రేటు ఇప్పటికే స్థిరీకరణ స్థాయిగా భావించే రీప్లేస్‌మెంట్ లెవల్ 2.1 కంటే కిందకు పడిపోయింది. 2024 నాటికే మన దేశంలో 65 ఏళ్లు పైబడిన వారి శాతం 7 దాటి, భారత్ అధికారికంగా ఏజింగ్ దశలోకి అడుగుపెట్టింది. 2049 నాటికి ఈ వాటా 14 శాతానికి పెరిగి ఏజ్డ్ సమాజంగా, ఆ తర్వాత కేవలం 16 ఏళ్ల వ్యవధిలోనే అంటే 2065 నాటికి 21 శాతానికి చేరి సూపర్ ఏజ్డ్ దేశంగా భారత్ మారబోతోంది. అమెరికా వంటి అగ్రరాజ్యానికి ఏజ్డ్ నుంచి సూపర్ ఏజ్డ్ కావడానికి 19 ఏళ్లు, ఇండోనేసియాకు 29 ఏళు పడితే.. భారత్ అత్యంత వేగంగా ఆ విషవలయంలోకి చేరిపోతుంది.ఇక్కడ అసలైన ప్రమాదం వృద్ధుల సంఖ్య పెరగడం ఒక్కటే కాదు. మనం ఎంత సంపన్నమైన తర్వాత వృద్ధులవుతున్నామన్నదే అసలు సమస్య. జపాన్, యూరప్, అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు ముందుగా పారిశ్రామికంగా ఎదిగి, ఆర్థికంగా పరిపుష్టమై, పూర్తిస్థాయిలో ధనిక దేశాలు గా మారిన తర్వాతే వృద్ధాప్య సమాజాలుగా మారాయి. కానీ భారత్ వంటి వర్ధమాన దేశాలు ఇంకా తలసరి ఆదాయంలో అట్టడుగున ఉన్న తరుణంలోనే వృద్ధాప్యంలోకి జారుకుంటున్నాయి. అంటే, ధనిక దేశం కాకముందే వృద్ధ దేశంగా మారే ప్రమాదం మన ముంగిట ఉంది. అత్యంత తక్కువ ఆదాయం ఉన్న దశలోనే కోట్లాది మంది వృద్ధులకు ఉచిత వైద్యం, పెన్షన్లు, దీర్ఘకాలిక సంరక్షణ భారాన్ని ప్రభుత్వాలు మోయాల్సి రావడం దేశ ఆర్థిక వ్యవస్థనే కుదేలు చేసే అంశం.పనిచేసే చేతులు తగ్గడం వల్ల ఉత్పాదకత తగ్గి, పన్నులు కట్టే యువతరం క్షీణిస్తే దేశ అభివృద్ధి చక్రం ఆగిపోతుంది. వినియోగదారులు తగ్గితే మార్కెట్ డిమాండ్ పడిపోయి పరిశ్రమలు నష్టపోతాయి. కేరళ కంటే ప్రస్తుతం చాలా రాష్ట్రాలు తక్కువ సంతానోత్పత్తి రేటును కలిగి ఉన్నప్పటికీ, అక్కడ సుదీర్ఘ కాలంగా సంతానోత్పత్తి రేటు తక్కువగా నమోదవుతోంది... 25 ఏళ్లలోపు జనాభా 37.4% జనాభాలో మూడవ వంతు ఉన్నారు. కేరళలో సంతానోత్పత్తి రేటు 1991 నాటికి 1.8కి పడిపోయింది. ప్రస్తుతం కేరళ (1.7 శాతం) కంటే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, జమ్మూ కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లో సంతానోత్పత్తి రేటు 1.6 శాతంగా ఉంది. 1991 నాటికి ఈ రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 3 కన్నా ఎక్కువ ఉండగా.. తమిళనాడులో మాత్రమే 2.2 శాతంగా ఉంది. తత్ఫలితంగా కేరళ కంటే 25 ఏళ్లలోపు జనాభా ఎక్కువ ఉంది.పట్టణ ప్రాంతాల్లో సంతానోత్పత్తి తక్కువగా ఉన్నందున, 25 ఏళ్లలోపు వారి సంఖ్య గ్రామీణ ప్రాంతాల కంటే తక్కువగా ఉంది. పట్టణ ప్రాంతాలకు వలసలు కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో మహిళల్లో ఎక్కువ ఆయుఃప్రమాణం.. దశాబ్దాలుగా లింగ నిష్పత్తులు క్షీణించడం వల్ల మహిళల్లో 25 ఏళ్లలోపు వారి నిష్పత్తి పురుషుల కంటే తక్కువగా ఉంటుంది. జాతీయంగా 47.4 శాతం ఉన్న పురుష జనాభాతో పోలిస్తే 25 ఏళ్ల కంటే తక్కువ వయస్సు మహిళల శాతం 46.3 శాతంగా ఉంది.దేశానికి లభించిన అతిపెద్ద వరం డెమోగ్రాఫిక్ డివిడెండ్ . ఈ కాలం ముగిసిపోవడానికి మనకు మిగిలి ఉన్న సమయం చాలా తక్కువ. ఈ ముప్పును గుర్తించి హెచ్చరిస్తున్న నాయకులను ఎగతాళి చేస్తూ కాలం గడిపితే.. యువ భారతం అతి త్వరలోనే భరించలేని ఆర్థిక భారంతో కుంగిపోయే వృద్ధ భారతం గా మిగిలిపోవడం తథ్యం.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులను వేగవంతం చేయాలి

**ఫ్యూచర్ సిటీలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటుకు ప్రత్యేక విధానం రూపొందించాలి.**

**-సీఎస్ సంజయ్ జాజు సమీక్ష**



హైదరాబాద్, అక్టోబర్ 5: గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం, విద్యా మౌలిక వసతుల అభివృద్ధి, ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

డిసెంబర్ 2027 నాటికి 67 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను దశలవారీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబర్ 2027 నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయడంతో పాటు, జూన్ 2028 నాటికి ఈ సంఖ్యను 87కు పెంచేలా పనులను వేగవంతం చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలను సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో అన్ని ఆధునిక సదుపాయాలతో నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరమైన క్రీడా మైదానాలు, వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్లు, ఆధునిక వంటశాలలు, డిజిటల్ తరగతి గదులు తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత గడువుల్లో నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు ఒకే క్యాంపస్ లో ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టారు. దేశంలో ఆదర్శవంతంగా ఉండే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు చేస్తున్నారు.

ఫ్యూచర్ సిటీలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు

తెలంగాణ రాష్ట్రంను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. లండన్ యూనివర్సిటీ వంటి ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థలను తెలంగాణకు ఆకర్షించేలా సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు లండన్ విశ్వవిద్యాలయం, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో పాటు మరో 4 అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఫ్యూచర్ సిటీలో తమ బ్రాంచీలు ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసాయని అధికారులు పేర్కొన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానించడం, క్యాంపస్‌ల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడులు, అనుమతులు, విద్యా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను ఈ విధానంలో పొందుపరచాలని అన్నారు.

తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిత అంతర్జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు సంబంధించి ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు జరిపి, గ్లోబల్ సమ్మిట్ సమయానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, రాహుల్ బొజ్జ, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత?

**కేటీఆర్ ... దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులుపై ఆధారాలు ఉంటే బయట పెట్టు**

**కేటీఆర్ ఆస్తులపై మరొక సారి ఆధారాలు బయటపెట్టిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం**




హైద్రాబాద్ అక్టోబర్ 5: కేటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే నాలుక కోస్తాం జాగ్రత? అనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం హెచ్చరించారు.సోమవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటిఆర్ కు దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం ఆస్తులుపై ఆధారాలు ఉంటే బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేటిఆర్ హైటెక్ సిటీలో యశోద ఆసుపత్రికి 210 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమిని 33కోట్లకు ఇచ్చారు. కరోన టైం లో యశోద ఆసుపత్రి 3వేల కోట్లు సంపాదించాడు. యశోద ఆసుపత్రికి ఎకరానికి 11కోట్ల చొప్పున 3ఎకరాలకు డబ్బులు ఇచ్చిండు. రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా పెట్టిండన్నారు. గజం లక్షా 50వేల ఉంటే గజం 33వేల కే ఇచ్చిండు. 16.06.205 జీవో 82,సర్వే నెం. 41/147.10.2015 జివో 191 ద్వారా యశోద ఆసుపత్రికి భూమిని ధారా దత్తం చేసిండు. 2015 లో కేటిఆర్ కు 15 శాతం వాటా ఇచ్చిండు, వాటి మీద ఇప్పుడు విచారణ జరుగుతుంది. కేటిఆర్ కు మతి స్థిమితం లేదు. పిచ్చి లేచి రోడ్ల పై తిరుగుతుండు.కేటిఆర్ ను ఎర్రగడ్డ కు పంపించాల్సింది. కేటిఆర్ చెంచా గాళ్లతో మాట్లాడిస్తున్నారు. మోడీకవర్ ఇప్పుడు పెట్టింది కాదు,సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభానికి మాత్రమే పోయాడు. మోడీకవర్ ఎండి డాక్టర్ అనిల్ కృష్ణ 42 మంది డైరెక్టర్లు. మెడికవర్ ఎండి అనిల్ కృష్ణ ను బెదిరించి కేటిఆర్ పది ఏండ్లు ఏడాదికి 10 కోట్లు లాగా 100 కోట్లు తీసుకుండు. కేటిఆర్ ఎపి అమరావతి లో 1000 కోట్లతో భార్య శైలిమా ఒరుతో హోటల్ కట్టిండు. కోహినూర్ హోటల్ లో బెదిరించి 25శాతం వాటా తీసుకున్నాడని ఆరోపించారు. కేటిఆర్ అయ్యకు అబ్బకు పుట్టి ఉంటే వాస్తవం కాదని చెప్పాలి. మా ముఖ్యమంత్రి గా ప్రమాణం స్వీకారం చేసినప్పటినుండి ఒక్క రూపాయి లేదు. నేను చూపించే హోటల్స్ ఆధారాలు అన్ని కేటిఆర్ ఒప్పుకుండు. 2021 లో జగన్ కు డబ్బులు ఇచ్చిండు. మెడికవర్ తో సీఎం రేవంత్ రెడ్డికి సంబంధం లేదు. రేవంత్ రెడ్డి కుటుంబనికి సంబంధం ఉంటే ఆధారాలు యట పెట్టాలి. మాక్సిన్ ఫార్మా కంపెనీ 31.03 2023 ఃతీబ హయాంలో పెట్టారుమాక్స్ బిన్ తో ముఖ్యమంత్రి కి సంబంధం ఏముందని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 2023 లో సీఎం రేవంత్ రెడ్డి అల్లుడికి 16శాతం వాటా ఉందిస్వచ్ బయో కంపెనీ జూన్ 24. 2025 లో ప్రారంభం అయిందిపసుపునూరి హరివర్దన్ రెడ్డి డైరెక్టర్ ముఖ్యమంత్రి కి సంబంధం లేదుసోడా కన్స్ట్రక్షన్ కంపెనీమాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి కొడుకుది. 2010 జూలై 12 న కంపెనీ పెట్టారుకేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గీత హుందాయి షో రూమ్ 2021 లో పెట్టారుసీఎం రేవంత్ రెడ్డి సతీమణి ఫ్యామిలీ ముందు నుండే ఉన్నత కుటుంబం. అపుడు రేవంత్ రెడ్డి మంత్రి కాదు, ముఖ్యమంత్రి కాదుమైండ్ వాల్ట్ కార్పోరేట్ స్కూల్ సీఎం రేవంత్ రెడ్డి కూతురిది అని కేటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తుండుమైండ్ వాల్ట్ కార్పోరేట్ స్కూల్ హైదరాబాద్ లేదు2014 ముందు కేటిఆర్ కు ఒక్క రూపాయి లేదు2014 తర్వాత వేల కోట్లు ఎట్లా వచ్చినవి కేటిఆర్? అని ప్రశ్నించారు.దొర అహకారం తో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కేటిఆర్ ను తన్ని తరిమివేస్తారుచెంచా గాళ్లతో ప్రెస్మీట్ పెట్టిస్తే తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు.

# స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైకాపా

**ఓటర్ల జాబితా పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి**

**హైకోర్టు తీర్పుపై లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్..**

**శుక్రవారానికి విచారణ వాయిదా**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ వివాదం దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. రాష్ట్రంలో వార్డుల విభజన, ఓటర్ల జాబితా (ఎస్ఐఆర్) అంశాలపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ వైకాపా నేత లేళ్ల అప్పిరెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సమరానికి సంబంధించి తలెత్తిన పలు అభ్యంతరాలను అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు.ఈ వ్యాజ్యాన్ని వైకాపా తరఫు న్యాయవాది భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎస్ఐఆర్ ఆధారిత తాజా ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. పాత జాబితాలతో కాకుండా, నూతన ఓటర్ల జాబితా సిద్ధమయ్యాకే ప్రక్రియ చేపట్టాలన్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసే అవకాశముందని విన్నవించారు.విచారణ సందర్భంగా ధర్మాసనంలోని జస్టిస్ బాగ్చి స్పందిస్తూ.. పురపాలక సరిహద్దుల ఫ్రీజింగ్ నిబంధనలు వార్డుల పరిధికి వర్తించవని వ్యాఖ్యానించారు. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు సీజేఐ ధర్మాసనం వెల్లడించింది.

## ఎమ్మెల్యేల ప్రజా సంబంధాల అధికారుల (ఖఖీూ) అవగాహన వర్క్‌షాప్‌లో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కార్యాలయం (అఓూ) ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే భవన్ వేదికగా శాసనసభ్యుల (ఓఒంబ) వద్ద పనిచేసే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల (ఖఖీూబ) కోసం ఏర్పాటు చేసిన "వన్ డే వర్క్‌షాప్" (ఒక రోజు అవగాహన సదస్సు) లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎంపీ చామల మాట్లాడుతూప్రజాప్రతినిధులకు మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పి.ఆర్.ఓ (ఖఖీూ)ల పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలోనూ, సమాచార మార్పిడిని వేగవంతం చేయడంలోనూ మెరుగైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు పి.ఆర్.ఓ లు పాల్గొన్నారు.

## దేవనకొండను కరువు మండలంగా ప్రకటించకపోవడంతో భగ్గుమన్న మండల రైతాంగం.

**కరువు మండలంగా ప్రకటించాలంటూ గంటన్నర పాటు టర్నింగ్ లో రాస్తారోకో నిర్వహించిన మండల రైతాంగం..**

**మండలంలో తీవ్రమైన కరువు నెలకొంది కరువు మండలంగా ప్రకటించండి ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల పరిస్థితి అగమ్య గోచరం**

**కరువు ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తాం....**

.దేవనకొండ అక్టోబర్ 5 కరువు మండలాల ప్రకటనలో శాస్త్రీయత లేకుండా అశాస్త్రీయంగా కరువు మండలాల ప్రకటన చేశారని దేవనకొండ మండలం కరువుగా ప్రకటించకపోవడం ఈ మండల రైతాంగానికి తీవ్రమైన నష్టమని ప్రభుత్వం వెంటనే దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి మండల రైతులను, ప్రజానీకాన్ని, కూలీలను ఆదుకోవాలని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు గౌస్ దేశాయ్, గిడ్డయ్య, వైసీపీ రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేవనకొండ మండలాన్ని కరువు మండలం గా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మండల రైతాంగంతో సిపిఐ, సిపిఎం పార్టీలు దేవనకొండ టర్నింగ్ దగ్గర రోడ్డు దిగ్బంధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైసిపి పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం మరియు కాంగ్రెస్ పార్టీలు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈసందర్భంగా సిపిఎం, సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు బి.వీర శేఖర్, యం.నరసరావు ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..కరువు పై శాస్త్రీయత ఉందని చెబుతున్న అధికారులు కర్నూల్ అర్బన్, ఆదోని-1 వంటి అర్బన్ కేంద్రాలను కరువుగా ఎలా ప్రకటిస్తారని ఆరోపించారు. ఆయా ప్రాంతాలలో పంట పొలాల్లో ఏ మేరకు విస్తీర్ణం ఉందో ప్రభుత్వానికి, అధికారులకు తెలుసా అని వారు ప్రశ్నించారు. 100 హెక్టార్ల భూమి కూడా లేని ఆ ప్రాంతాలలో కరువు ప్రకటించడం అధికారుల అలసత్వానికి నిర్లక్ష్యానికి నిదర్శనమని వేల హెక్టార్లో దేవనకొండ మండలంలో సాగుచేసిన రైతులను అధికారులు ప్రభుత్వం నిండా ముంచిందని వారు విమర్శించారు. నిజంగా అధికారులకు ప్రభుత్వ పెద్దలకు చిత్తశుద్ధి ఉంటే దేవనకొండ మండలంలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులకు సమాధానం చెప్పడానికి గ్రామాల పర్యటించాలని వారు పేర్కొన్నారు. ఎలాంటి శాస్త్రీయత లేకుండా కరువు మండలాల ప్రకటించడంపై అధికారులపై గౌరవం పోయే విధంగా ఉందని పేర్కొన్నారు. మండలంలో పంటలు భూమికి జానడు ఎత్తు కూడా లేవని పత్తి పంట నాలుగు పువ్వులు పూసి మూడు కాయలు కాసి ఒక కాయ మాత్రమే పత్తి వచ్చిందని అదేవిధంగా వేరుశనగ ఆముదము టమోటా వంటి పంటల తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు. కోటిన్నర దాకా ఇన్సూరెన్స్ రైతుల నుండి వసూలు చేశారని అసలే అప్పుల లో కూరుకుపోయిన రైతులు తల తాకట్టు పెట్టి పంటల బీమా చేయించుకున్నారని ఇప్పుడు మండలంలో కరువు లేదనడం రైతులను మరింతగా కృంగా తీసేదిగా ఉందని వారు పేర్కొన్నారు. కరువు మండలాల ప్రకటనలో చాలా బాధ్యతారహితంగా ప్రభుత్వము అధికారులు వ్యవహరించారని వారు పేర్కొన్నారు.




ప్రకటనలో దేవనకొండ మండలాన్ని కరువుగా ప్రకటించకపోతే ఈ మండల రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని, ప్రభుత్వం కరువైన ప్రకటించాలా లేకపోతే మండల ప్రజలకు తిండి అయిన పెట్టాలని వారు డిమాండ్ చేశారు దశలవారీగా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేంతవరకు రైతులతో కలిసి ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామకృష్ణ (కిట్టు) సిపిఐ,సిపిఎం జిల్లా నాయకులు మద్దిలేటి శెట్టి, నబి రసూల్,ఆనంద్ బాబు, వైసీపీ నాయకులు అలారుదిన్నె ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజారెడ్డి, తపాల శ్రీనివాసులు ,అరుణ్ కుమార్ ,నారాయణ రెడ్డి, ఆస్పరి జడ్పిటిసి మాజీ జడ్పిటిసి దొరబాబు, ఎల్కె శీను ,పరమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వామపక్ష పార్టీల కార్యకర్తలు శ్రీనివాసులు కాశీము శంకరయ్య అశోక్ యూసుఫ్ భాస్కర్ కృష్ణ బజారి నరసింహులు మహబూబ్ బాషా మహేంద్ర పాండు శ్రీనివాసులు బజారి దొడ్డప్ప సుధాకర్ తదితరులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపి హై కోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా ఐదుగురు జడ్జిలు బాధ్యతల స్వీకరణ

అమరావతి,అక్టోబర్ 05 ఆంధ్రప్రదేశ్ హై కోర్టుకు శాశ్వత న్యాయమూర్తులుగా అదనపు న్యాయమూర్తులు జస్టిస్ కుంచం మహేశ్వరరావు,జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్ (టీసీడీ శేఖర్),జస్టిస్ చల్లా గుణరంజన్,జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ,జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణ రావులు బాధ్యతలు స్వీకరించారు.ఏపి హై కోర్టు మొదటి కోర్టు హాల్లో ఫుల్ బెంచ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ కుంచం మహేశ్వర రావు,జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్ (టీసీడీ శేఖర్),జస్టిస్ చల్లా గుణ రంజన్,జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ,జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణ రావులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర హై కోర్టులో ఐదుగురు శాశ్వత న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయగా ఈ5గురు శాశ్వత న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం జరిగింది. ఏపీ హైకోర్టులో సేవలందిస్తున్న ఇతర గౌరవనీయ న్యాయ మూర్తులందరూ ఈ వేడుకకు హాజరై తమ సహచర న్యాయ మూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తులు,బార్ కౌన్సిల్ ప్రతినిధులు,హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ న్యాయ వాదులు,న్యాయాధికారులు,రిజిస్ట్రార్లు,న్యాయశాఖ అధికారులు,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ పోల్స్‌పై సజ్జల వర్సెస్ జగన్ సైలెంట్ వార్!

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనున్న వేళ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల వ్యూహంపై అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో అభిప్రాయ భేదాలు రాజుకున్నట్లు తాడేపల్లి వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం నిర్వీర్యమైపోవడం, వరుసగా నేతలు పార్టీని వీడుతుండటంతో.. అసలు స్థానిక పోరులో బరిలోకి దిగాలా వద్దా అనే అంశంపై పార్టీ అగ్రనాయకత్వం రెండు పక్షాలుగా చీలినట్లు తెలుస్తోంది. ప్రత్యక్ష పోరుకు దిగడం కంటే ఎన్నికల బహిష్కరణే మేలని సజ్జల సూచిస్తుంటే, వెనకడుగు వేస్తే పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని జగన్ పట్టుబడుతున్నట్లుగా చెబుతున్నారు.



### సజ్జల లెక్కలు క్లియర్

సజ్జల రామకృష్ణారెడ్డి ఆలోచన వెనుక పక్కా రాజకీయ లెక్కలు, భయాలు ఉన్నాయని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జగన్ సొంత ఇలాకా అయిన పులివెందుల నియోజకవర్గంలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ వైసీపీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. సొంత గడ్డపైనే పరువు కాపాడుకోలేని దుస్థితిలో ఉన్నప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ హవా కొనసాగుతున్న తరుణంలో ఎన్నికలకు వెళితే అభ్యర్థులే దొరకరని, కనీసం గట్టి పోటీ కూడా ఇవ్వలేమని సజ్జల అంతర్గతంగా వాదిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఏకపక్షంగా కూటమి క్లీన్‌స్వీప్ చేస్తే, మిగిలిన అరకొర క్యాడర్ కూడా పూర్తిగా చేజారిపోతుందని, అందుకే అధికార దుర్వినియోగం, ఈసీ పక్షపాతం అనే నెపంతో ఎన్నికలను బహిష్కరిస్తే పరువు దక్కుతుందని ఆయన ప్రతిపాదించినట్లు చెప్పుకుంటున్నారు.

పోటీ చేయాలన్న పట్టుదలతో సజ్జల

అయితే వైఎస్ జగన్ మాత్రం ఈ సూచనను ఏమాత్రం జీర్ణించు కోలేకపోతున్నారు. రాజకీయాల్లో పోరాటం చేయకుండా బరిలోంచి పారిపోవడం తన ఇంటా వంటా లేదని, ఎన్నికలను బహిష్కరిస్తే ప్రత్యర్థుల ముందు పూర్తి లొంగుబాటు ప్రకటించినట్లవుతుందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిస్తోంది. అంతేకాకుండా ఎన్నికలు బహిష్కరిస్తే గ్రామీణ స్థాయిలో వైసీపీ ఉనికి నామరూపాలు లేకుండా పోతుందని, గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి స్థానంలోనూ పోటీ చేసి తీరాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ క్రమంలోనే సజ్జల పాత్రను పక్కన పెట్టి, తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జగన్ స్వయంగా వరుసగా పది గంటల పాటు రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో వన్-టు-వన్ సమీక్షా సమావేశాలు నిర్వహించి క్లాస్ పీకారు.

### సజ్జలను పక్కన పెట్టి జగన్ సమీక్ష

జగన్ నిర్వహించిన ఈ కీలక సమావేశాల్లో సజ్జల రామకృష్ణారెడ్డి ఉనికి కేవలం నామమాత్రంగానే పరిమితమైందన్నది తాడేపల్లి ఇన్‌సైడ్ టాక్. గతంలో ప్రతి సమీక్ష, విధానపరమైన నిర్ణయంలో ఆధిపత్యం చలాయించిన సజ్జల, తాజా సమీక్షల్లో మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది. డబ్బులు లేవు.. క్యాడర్ భయపడుతోంది అంటూ సన్నాయి నొక్కులు నొక్కిన నేతలకు జగన్ సీరియస్ వార్నింగ్‌లు ఇస్తూ, ఒక్కో స్థానానికి ముగ్గురేసి అభ్యర్థుల పేర్లను పక్కాగా సిద్ధం చేయాలని ఆదేశించడంతో కథ అడ్డం తిరిగింది. అధినేత పట్టుదల ముందు తన బహిష్కరణ వ్యూహం వీగిపోవడంతో సజ్జల తప్పనిసరి పరిస్థితుల్లో రాజీపడాల్సి వచ్చింది. ప్రభుత్వ బెదిరింపులను ధైర్యంగా ఎదుర్కొని బరిలో నిలవాలంటూ,లీగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలంటూ ఆయన నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, ఆయన మాటల్లో మునుపటి ఉత్సాహం కనిపించడం లేదని క్యాడర్ గుసగుసలాడుకుంటోంది. పార్టీలో అంతర్గతంగా భరోసా లేకపోవడం, అగ్రనేతల మధ్య వ్యూహాత్మక విభేదాలు రచ్చకెక్కడం స్థానిక పోరులో వైసీపీ కొంపముంచుతుందా లేక జగన్ మొండితనమే పార్టీని గట్టెక్కిస్తుందా అన్నది వేచి చూడాలి.

## రూటు మార్చిన జగన్. గెలుపు గుర్రాల కే టిక్కెట్లు

**స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక పై వైసీపీ కొత్త వ్యూహం**

**మేయర్, మున్సిపల్ చైర్మన్ స్థానాలకు మూడు పేర్లు.**

**సర్వేలు,క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా తుది ఎంపిక.**

**జిల్లా అధ్యక్షులకు జగన్ దిశానిర్దేశం**

తాడేపల్లి, స్థానిక సంస్థల ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థుల ఎంపిక విషయంలో రూటు మార్చినట్లు,పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది.గతంలో నాయకత్వానికి నచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చే విధానానికి భిన్నంగా ఈసారి గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇవ్వాలని జగన్ భావిస్తున్నట్లు సమాచారంముఖ్యంగా మేయర్, మున్సిపల్ చైర్మన్ వంటి కీలక పదవులకు ముందుగానే ఒక పేరును ఖరారు చేయకుండా.ప్రతి స్థానానికి మూడు పేర్లతో జాబితా సిద్ధం చేయాలని పార్టీ జిల్లాఅధ్యక్షులు,స్థానిక నాయకత్వానికి,సూచించి నట్లు తెలుస్తోంది.ఈ ముగ్గురిలో ఎవరి పట్ల ప్రజలలో ఆదరణ ఉందో ఎవరి సామాజిక సమీకరణాలుఅనుకూలంగా ఉన్నాయో ? పార్టీ కేడర్‌ను ఎవరు సమన్వయంచేయగలరో. అనే అంశాలను పరిశీలించి తుది అభ్యర్థిని ఎంపిక చేసే విధానం ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇక సిఫార్సులకే పరిమితం కాకుండా.స్థానిక ఎన్నికలలో అభ్యర్థి వ్యక్తిగత బలం కీలకంగా ఉండ టంతో,కేవలం నాయకుల సిఫార్సులు, పరిచయాలు, వర్గ సమీకరణాల ఆధారంగా కాకుండా సర్వేలు,క్షేత్రస్థాయి సమాచారం, ప్రజాభిప్రాయం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఆలోచనకు జగన్ వచ్చినట్లు,సమాచారం.ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షులు, రీజినల్ కోఆర్డినేటర్ల,తో నిర్భహించిన సమా వేశాలలో స్థానిక ఎన్నికల సన్నద్ధత పై జగన్ సమీక్ష నిర్వహించారు.బలమైన, విశ్వసనీయమైన అభ్యర్థులను ముందుగానే గుర్తించాలని,స్థానిక నాయకులు కేడర్‌తో విస్తృతంగా చర్చించాలని సూచించినట్లు వైఎస్సార్‌సీపీ అధికారికంగా వెల్లడించిందిమూడు పేర్లు ఒకే తుది ఎంపిక,మేయర్,చైర్మన్ స్థానాలకు మూడు పేర్లను పరిశీలనలో ఉంచి,వాటిలో గెలుపు అవకాశాలు,ప్రజలలో ఉన్న గుర్తింపు,స్థానిక రాజకీయ సమీకరణాలు,కేడర్ బలం తదితర అంశాలను బేరీజు వేసి తుది అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశం ఉంది.స్థానిక ఎన్నికలలో టిక్కెట్ కోసం జరిగే లాబీయింగ్,కు బదులుగా "గెలిపించే సత్తా..ఎవరికుంది.అనే ప్రశ్నకు ప్రాధాన్యం లభించే అవకాశం ఉందన్న చర్చ వైఎస్సార్‌సీపీలోమొదలైంది.గత అనుభవాల నేపథ్యంలో వ్యూహ మార్పు. స్థానిక ఎన్నికలలో పార్టీ గుర్తుతో పాటు అభ్యర్థి వ్యక్తిగత,పరిచయాలు,సామాజిక సంబంధాలు,స్థానిక సమస్యల పై అవగాహన,కేడర్‌తో సమన్వయం వంటి అంశాలు ప్రభావం చూపుతాయి.ఈసారి ముందుగానే మూడు పేర్లను గుర్తించి,క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి తుది నిర్ణయం తీసుకోవాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ప్రక్రియ అమలైతే వైఎస్సార్‌సీపీ స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో ఒక విధమైన సర్వే ఆధారిత ఎంపిక విధానం కు నాంది పలికినట్లవుతుంది.తుది అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యే వరకు పేర్లు,సామాజిక సమీకరణాలు,రిజర్వేషన్లుతదితర అంశాల ఆధారంగా మార్పులు ఉండే అవకాశం ఉంది.మూడు పేర్లను పరిశీలించి చివరకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్యర్థికే టిక్కెట్, . ఇవ్వాలన్నది ప్రస్తుతం పార్టీ వర్గాలలో వినిపిస్తున్న ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది



# బీసీ రిజర్వేషన్లు =ఓటు బ్యాంక్ డ్రామాలు

విజయవాడ, అక్టోబరు 5, ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవోలను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీల మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సర్వోన్నత న్యాయస్థానం నిబంధనలకు ఈ జీవోలు విరుద్ధమని స్పష్టం చేస్తూ, ఆరు వారాల్లో ప్రక్రియ ప్రారంభించి ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్తామని సీఎం చంద్రబాబు ప్రకటించినప్పటికీ, న్యాయపరంగా ఇది నిలబడదని తెలిసి కూడా వేస్తున్న రాజకీయ ఎత్తుగడగానే స్పష్టమవుతోంది. రాజ్యాంగబద్ధమైన పరిమితులను అధిగమించి రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదని రాజ్యాంగ ధర్మాసనాలు ఎన్నోమార్లు స్పష్టం చేశాయి. సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చింది. స్థానిక సంస్థల్లో రాజకీయోచిత వెనుకబాటుతనాన్ని నిర్ధారించేందుకు త్రిసభ్య కమిషన్ ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించకుండా , 50 శాతం సీలింగ్‌ను దాటుకుని ఏ రాష్ట్రమూ రిజర్వేషన్లు పొడిగించకూడదని పేర్కొంది. ఈ తీర్పులు ఉన్నప్పటికీ 34 శాతం కోటాతో జీవోలు తెచ్చి, అది కోర్టుల్లో చెల్లదని తెలిసీ సుప్రీంకోర్టుకు వెళ్లడం కేవలం రాజకీయ వ్యూహాల్లో భాగంగానే జరుగుతోంది. ఈ తరహా రాజకీయ వ్యూహాలు తెలుగు రాష్ట్రాలకు కొత్తవేమీ కావు. ఉమ్మడి ఏపీ సమయం నుంచి మొన్నటి తెలంగాణ పంచాయతీ ఎన్నికల వరకు కూడా ప్రభుత్వాలు 50 శాతానికి మించి బీసీ కోటాను పెంచుతూ నిర్ణయాలు తీసుకోవడం, న్యాయస్థానాలు వాటిని అడ్డుకోవడం క్రమబద్ధమైన పరిణామంగా మారింది. తెలంగాణలోనూ బీసీ రిజర్వేషన్లపై గతంలో తెచ్చిన ఆర్డినెన్సులు కోర్టుల్లో నిలబడలేక చివరకు 50 శాతం లోపే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. ప్రభుత్వాలు రాజ్యాంగ నిపుణుల సలహాలు తీసుకోకుండా లేదా తెలిసీ విస్మరించి, ఎన్నికల ముందు భారీ రిజర్వేషన్ల హామీలు ఇవ్వడం ఒక అనవసర సంప్రదాయంగా మారింది. ఈ తరహా పరిమితికి మించిన రిజర్వేషన్ల హామీలు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఇచ్చేవి కావు. ఇవి ప్రధానంగా ఓటు బ్యాంకులను ఆకట్టుకునేందుకు ఆడే రాజకీయ క్రీడ. బీసీ వర్గాల్లో అత్యాశలు, ఆకాంక్షలు రేకెత్తించడం, ఆపై జీవోలను సిద్ధం చేయడం, న్యాయస్థానాలు రాజ్యాంగ చట్రంలో వాటిని కొట్టేయగానే మేము బీసీలకు న్యాయం చేయాలని చూశాం, కానీ కోర్టులు అడ్డుకున్నాయి అంటూ సానుభూతి పొందేందుకు ప్రయత్నించడం రాజకీయ పార్టీల పరిపాటిగా మారింది. దీనివల్ల అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగకపోగా, స్థానిక సంస్థల ఎన్నికలు సుదీర్ఘకాలం పాటు వాయిదా పడి స్థానిక పాలన స్తంభించి పోతోంది. వాస్తవానికి, బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టబద్ధమైన అధిక ప్రాతినిధ్యం కల్పించాలనే నిజమైన చిత్తశుద్ధి ప్రభుత్వాలకు ఉంటే, ముందుగా ట్రిపుల్ టెస్ట్ ద్వారా క్షేత్రస్థాయి డాటాను సేకరించి, రాజ్యాంగ సవరణల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. లేదా 50 శాతం పరిమితికి లోబడే బీసీలకు గరిష్టంగా లబ్ధి చేకూరేలా సీట్ల కేటాయింపు చేయాలి. కానీ, ఆచరణాత్మక పరిష్కారాలను విస్మరించి, న్యాయపోరాటం పేరుతో కాలయాపన చేయడం వల్ల సమయం, ప్రజాధనం వృథా కావడం తప్ప మరే ఫలితం ఉండదు. హైకోర్టు తీర్పు ను బట్టి చూస్తే సుప్రీంకోర్టుకు వెళ్లినా ఏపీ ప్రభుత్వానికి ఉపశమనం లభించే అవకాశాలు అత్యల్పం. కాబట్టి కోర్టుల వల్ల జరగలేదనే రాజకీయ నెపం నెట్టడం ఆపి, సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి ఎన్నికల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయడమే ప్రజాస్వామ్య బద్ధమైన మార్గం. బీసీ సమాజం కూడా కేవలం కాగితాలపై ఇచ్చే 34 శాతం హామీల కంటే, చట్టబద్ధంగా అమలుకు సాధ్యమయ్యే ప్రాతినిధ్యంపైనే స్పష్టమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. డేటాను పూర్తిగా పరిశీలించకుండానే

2025 డిసెంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ సర్వే నిర్వహించింది. రాష్ట్ర జనాభా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగం, ఇళ్లు, ఆస్తుల స్థితిగతులతో పాటు అన్ని కీలక వివరాలను సేకరించింది. 2026 జూన్‌లో ఈ వివరాలను స్థానిక సంస్థల ముందుంచి ప్రజలు వెరిఫై చేసుకునే అవకాశం కల్పించింది. మొత్తం 39 అంశాలపై సామాజిక ధ్రువీకరణ చేపట్టారు. ఈ డేటా ఆధారంగా రాష్ట్ర జనాభాలో బీసీలు దాదాపు 50.42% (గ్రామీణ ప్రాంతాల్లో 48.84%, పట్టణాల్లో 54.35%) ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 1/3వ వంతు, గ్రామీణ స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించడానికి రెండు జీవోలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. అయితే, సుప్రీంకోర్టు గతంలో కె.కృష్ణమూర్తి, వికాస్ కిషన్‌రావ్ గావ్లీ, సురేష్ మహాజన్, బిర్రు ప్రతాప్‌రెడ్డి కేసుల్లో ఇచ్చిన తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50%కి మించకూడదంటూ ప్రతివాదులు ఈ జీవోలను హైకోర్టులో సవాల్ చేశారు. ఆ తీర్పులు వెలువడే నాటికి, నేటికీ పరిస్థితులు మారాయని సమగ్ర కుటుంబ సర్వే తేల్చిందని రాష్ట్ర ప్రభుత్వం వాదించింది. రాజకీయ రిజర్వేషన్లను కేవలం జనాభా ఆధారంగా కాకుండా సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా చేపడుతున్నట్లు హైకోర్టుకు వివరించినట్లు ప్రభుత్వం తెలిపింది. అయినప్పటికీ రిజర్వేషన్లు 50%కి మించకూడదన్న కారణంతో హైకోర్టు ఆ రెండు జీవోలను రద్దు చేసింది.

కె.కృష్ణమూర్తి, వికాస్ గావ్లీ కేసుల్లో తీర్పులను లోతుగా విచారించి సేకరించిన డేటా అందుబాటులో ఉంటే రిజర్వేషన్లు 50 శాతం మించొచ్చు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని స్థానిక సంస్థలన్నీ ధ్రువీకరించాయి. ఆ ప్రక్రియ సరిగా జరిగిందా లేదా అని పరిశీలించడానికి బదులు హైకోర్టు దాన్ని పూర్తిగా రద్దు చేయడం సరికాదని సుప్రీంకోర్టు పిటిషన్‌లో పేర్కొంది. రిజర్వేషన్లపై 50% పరిమితి అన్నివేళలా తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనేమీ కాదని 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొందని ఏపీ ప్రభుత్వం గుర్తుచేసింది. స్థానిక సంస్థల పాలక వర్గాల కాలపరిమితి ముగిసిపోయిన నేపథ్యంలో ఎన్నికలు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ఖరారుకు తగిన కసరత్తు చేసిందని, కేవలం జనాభా ప్రాతిపదికన ఉజ్జాయింపుగా బీసీలకు 34% రిజర్వేషన్లను ఖరారు చేయలేదని స్పష్టం చేసింది.

## సవాళ్లతో ఏకం... సాధ్యమేనా

విజయవాడ, అక్టోబరు 5, దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఏపీ ఎన్నికల్లో తన సర్వేల ద్వారా సోషల్ మీడియాలో క్రేజ్ సంపాదించిన 'కేకే సర్వేస్' అధినేత కిరణ్ కొండేటి ఇప్పుడు డైరెక్ట్ రాజకీయాల్లోకి రంగప్రవేశం చేస్తున్నారు. ఇప్పటివరకు తెరవెనుక కూర్చుని ఓట్ల శాతం, సీట్ల అంచనాలు చెప్పిన ఆయన, ఇకపై ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా విజయవాడలోని ఓ స్టార్ హోటల్‌లో ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటు చేసి 'ఏకం' అనే కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి, అర్హత ఉన్న సాధారణ ప్రజలను ప్రోత్సహించడమే ఈ 'ఏకం' పార్టీ ప్రధాన లక్ష్యమని కిరణ్ తెలిపారు. కుల, మత, జాతి భేదాలకు అతీతంగా ప్రజలను ఒకే వేదికపైకి తెచ్చి రాజకీయాల్లోకి తీసుకురావడమే తన ధ్యేయమన్నారు. పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల నుంచి మొదలుపెట్టి, భవిష్యత్తులో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఏకం అభ్యర్థులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు.గతంలో కొన్ని ఎన్నికల ఫలితాలను అంచనా వేసి లైమ్‌లైట్‌లోకి వచ్చిన కిరణ్ కొండేటి, ఆ తర్వాత ఇచ్చిన కొన్ని సర్వే అంచనాలు తలకిందులు కావడంతో సోషల్ మీడియాలో విమర్శలు ఎదుర్కొన్నారు. సర్వేల పేరుతో ప్రజల ముందుకు వెళ్తే ఇక ఫలితం ఉండదనే వాస్తవాన్ని గుర్తించే ఈసారి నేరుగా రాజకీయాల్లోకి వస్తున్నారని ప్రచారం సాగుతోంది.ఏపీలోని స్థానిక సంస్థల ఎన్నికలంటే గ్రామస్థాయిలో గ్రూప్ తగాదాలు, బలమైన కేడర్, భారీగా డబ్బుతో ముడిపడి ఉండే సున్నితమైన అంశం. కేవలం ఒక వేదికను సృష్టించి ఆసక్తి ఉన్నవారికి అవకాశం ఇస్తే సరిపోదని, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని నడపడం, ఎన్నికల ఖర్చులను భరించి గెలవడం అంత తేలికైన విషయం కాదనే ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. సర్వేల పేరిట సోషల్ మీడియాలో క్రేజ్ సంపాదించిన ఆయన..కొత్త రాజకీయ ప్రయాణంలో ఏ మేరకు రాణిస్తారనేది వేచి చూడాలి.

## వారంలో ఎన్నికల నోటిఫికేషన్

గుంటూరు అక్టోబరు 5, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు దాదాపుగా పూర్తి చేసాయి. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నగారా మోగించేందుకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. ఈ నెల 7న అమరావతి నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్? అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు , పోలీస్ కమిషనర్లతో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన క్షేత్రస్థాయి సంసిద్ధతను కమిషన్ నిశితంగా పరిశీలించనుంది. ఓటర్ల జాబితా ఖరారు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు లభ్యత, ఎన్నికల నిర్వహణా సిబ్బంది కేటాయింపు , సమస్యాత్మక ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలకు ఎస్ఈసీ స్పష్టమైన దిశానిర్దేశం చేయనుంది. నిష్పాక్షికంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యంగా యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్నారు.కలెక్టర్లు, ఎస్పీల భేటీ ముగిసిన వెంటనే? ఈ నెల 8 లేదా 9 తేదీల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎస్ఈసీ అధికారికంగా విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొదటి స్థానిక పోరు కావడంతో అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కూటమి తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని భావిస్తుంటే? ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయిలో పుంజుకోవడానికి ఈ ఎన్నికలను సవాలుగా తీసుకుంటోంది.సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి తీర్పు వచ్చినా దానికి తగ్గట్లుగా నోటిఫికేషన్ ఇవ్వనున్నారు

## వైసీపీకి అభ్యర్థుల కష్టాలు

నెల్లూరు, అక్టోబరు 5, ఆంధ్రప్రదేశ్‌లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీకి అనేక ఇబ్బందులున్నాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి వ్యయంతో పాటు అధికార పార్టీని ఎదుర్కొనడం అంత సులువుకాదు. మంచి అభ్యర్థులున్నా అధికార పార్టీని తట్టుకోవడం అంత ఈజీ కాదు. ఎందుకంటే.. అన్ని వైపుల నుంచి వత్తిడులు ఉంటాయి. ప్రజలు సహజంగా అధికార పార్టీ కి మద్దతుగా నిలిచేందుకు ఇష్టపడతారు. దీంతో ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అభ్యర్థుల వ్యయం కూడా వైసీపీకి ఇబ్బందిగా మారనుంది. మరొకవైపు పోలీసు కేసులు, ఇతర ఇబ్బందులు పార్టీ కార్యకర్తలను పోలింగ్ కేంద్రాల వద్దకు రావడం కూడా అంత సులువు కాదు. ఇవన్నీ అధిగమించడంతో పాటు ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇబ్బందులు కలగొచ్చు. ఆంధ్రప్రదే హైకోర్టు తీర్పు వెలువరించడం మరియు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులు, సవాళ్లు అనేకం ఉన్నాయి. ఎన్నికల వాయిదా ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయ్యే వరకు ఎన్నికలు నిర్వహించకూడదని వైసీపీ వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఆరు వారాల్లోపు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించడంతో వైసీపీ వ్యూహానికి ఎదురుదెబ్బ తగిలింది. గత సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ క్యాడర్‌లో ఇంకా పూర్తి స్థాయిలో మనోధైర్యం రాలేదని, క్షేత్రస్థాయిలో నాయకులు, అభ్యర్థుల లభ్యతపై సందిగ్ధత ఉందనే చర్చ జరుగుతోంది.అన్ని స్థానాల్లోనూ కచ్చితంగా పోటీ చేయాలని పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అధికార కూటమి ప్రభుత్వంలో స్థానికంగా ఎదురుదెబ్బలు తగులుతాయనే ఆందోళన కొందరిలో ఉంది. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇష్టపడే అభ్యర్థులు కూడా కొంత కష్టంగానే కనిపిస్తారుఅభ్యర్థులను బలవంతంగా ఎంపిక చేసినప్పటికీ వారు ఖర్చు పెట్టుకునేందుకు ముందుకు రారు. అధికార పార్టీకి ధీటుగా తాము ఖర్చు చేయలేమని ముందుగానే చేతులెత్తాస్తారు. అది పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకు భారంగా మారనుంది. ఆర్థిక భారాన్ని ఇన్ ఛార్జులు భరిస్తారా? లేక పార్టీ నాయకత్వం భరిస్తుందా? అన్న దానిపై స్పష్టత లేదు. దీంతో స్థానిక నియోజకవర్గాల ఇన్ ఛార్జులు మాత్రమే ఈ ఖర్చును భరాయించుకోవాల్సి వస్తే పోటీకి అయితే నిలబెడతారు కానీ, ఖర్చు మాత్రం ఎక్కువగా పెట్టరన్నది అందరికీ సత్యమే. ఖర్చు పెట్టని పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, అందులోనూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవడం అంత సులువు కాదు. అదే ఇప్పుడు వైసీపీకి మైనస్ పాయింట్ గా కనిపిస్తుంది. జగన్ కేంద్ర పార్టీ ఆఫీసులో కూర్చుని ఎన్ని ఆదేశాలు జారీ చేసినప్పటికీ చివరకు ఖర్చు చేయాల్సి రావడం లోకల్ లీడర్లే కావడంతో అంతగా సుముఖంగా ఉండరు. ఇవన్నీ వైసీపీ విజయాలకు బ్రేకులు వేస్తాయన్న విశ్లేషణలు మాత్రం జోరుగా వినిపిస్తున్నాయి

## అప్పాజీపేటలో అర్ధరాత్రి మిస్టరీ

అనంతపురం అక్టోబరు 5, అనంతపురం జిల్లాలో అప్పాజీపేటలో వారం రోజులుగా గాల్లోంచి రాళ్లు పడుతున్నాయి. అవి ఎక్కడ నుంచి వస్తున్నాయో.. ఎలా పడుతున్నాయో అర్థం కాక గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. పోలీసులు నిఘా పెట్టిన సమయంలో ఈ రాళ్లు పడ్డాయి. దీంతో ఇది ఏ దెయ్యం పనో అని గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్వామిజీల దగ్గరకు పరుగులు తీస్తున్నారు. అయితే ఆకతాయిల పని అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నట్టు తెలుస్తుంది. ప్రజలు మాత్రం రాత్రిపూట నిద్రపోలేకపోతున్నామని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించమని కోరుతున్నారు.అనంతపురం జిల్లాలో అప్పాజీపేటలో ఓ వింత పరిస్థితి నెలకొంది. ఆ గ్రామంలో వారం రోజులుగా గాల్లోంచి రాళ్లు పడుతున్నాయి. ఈ పరిణామంతో రాత్రైతే చాలు వణికిపోతున్న జనం.. ఆ ఊర్లో ఉండాలంటే భయపడిపోతున్నారు. ఈ ఘటన వల్ల ఇప్పటికే చాలా ఇళ్లు డ్యామేజ్ అయ్యాయి. ఇళ్ల పైకప్పులు పగిలిపోయాయి. ఆ రాళ్లు ఎక్కడ నుంచి వస్తున్నాయో తెలియక ఆ ఊరి ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. రాత్రి పూట అందరూ ఒకే చోటకు చేరుతున్నారు. ఈ విషయంపై ప్రజలు రకరకాలుగా ఆలోచనలు చేస్తున్నారు. ఎవరైనా కావాలనే చేస్తున్నారా? దైవం పనా? దెయ్యం పనా? అనే ఊహగానాలు జోరందుకున్నాయి.ఈ బాధ భరించలేక ప్రజలు చివరి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న తర్వాత నలుగురు పోలీసులు ఆ గ్రామంలో గస్తీ కూడా నిర్వహించారు. ఆ సమయంలో కూడా గాల్లోంచి రాళ్లు పడ్డాయి. అయినా ఫలితం లేకపోయింది. ఈ విషయంపై ప్రజలు స్వామిజీల దగ్గరకు పరుగులు తీస్తున్నారు. పోలీసులతో పాటు సుమారు 20 మంది యువకులు కూడా ఈ మిస్టరీని ఛేదించడానికి కొండపైకి వెళ్లి పరిశీలించారు. అప్పుడు కూడా ఇళ్లపై రాళ్లు వచ్చి పడ్డాయి.దీంతో ఆ గ్రామ ప్రజలు ఇది కచ్చితంగా అదృశ్య శక్తుల పనే.. అని అనుమానిస్తున్నారు. అయితే అలాంటి దానికి ఆస్కారం లేదని, ఇది ఆకతాయిలు చేస్తున్న పనిగా కనిపిస్తుందని పోలీసులు భావిస్తున్నట్టు సమాచారం. ఇందులో భాగంగానే పోలీసులు నిఘా ఉన్న సమయంలో రాళ్లు ఎలా పడుతున్నాయో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు వ్యక్తులే కావాలనే రాళ్లు విసురుతూ భయాందోళనకు గురి చేస్తున్నారా? దీనికి ఇంకేదైనా కారణముందా? అనే కోణంలో దర్యాప్తు సాగుతుంది. అయితే రాళ్ల దాడి వల్ల ప్రజలు రాత్రిళ్లు ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నారు. ఎక్కువగా సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రాళ్లు పడ్డాయని స్థానికులు చెబుతున్నారు. చాలామంది గ్రామానికి వచ్చి వీడియోలో, ఫోటోలు తీసుకెళ్తున్నారని కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు. దీంతో తమకు భద్రత కల్పించాలని గ్రామస్థులు పోలీసులను కోరుతున్నారు.అయితే తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలా జరిగిన ఘటనలు అనేకం జరిగాయి. ప్రకాశం జిల్లా, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలోని గ్రామాల్లో అచ్చం ఇలాగే రాత్రైతే ఇళ్లపై రాళ్లు పడేవి. 'జన విజ్ఞాన వేదిక' ప్రతినిధులు, పోలీసులు నైట్ విజన్ కెమెరాలు పెట్టి దర్యాప్తు చేశారు. ఆ విచారణలో గ్రామస్థులే ఆస్తి తగాదాల వల్ల ఈ రాళ్లు విసిరినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో అప్పాజీపేటలో కూడా పోలీసులు సాధారణ గస్తీని నిర్వహించే బదులు సీసీ కెమెరాలు, డ్రోన్లు లేదా నైట్ విజన్ కెమెరాలు ఉపయోగిస్తే ఈ రాళ్ల వాన మిస్టరీ త్వరగా వీడే అవకాశం ఉంటుంది.

## జనసేనలో పవర్ పోరు..

కాకినాడ అక్టోబరు 5, జనసేన పార్టీలో ప్రస్తుతం పదవులు మరియు టికెట్ల కోసం అంతర్గత పోటీ మరియు ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2024 ఎన్నికల్లో 100 శాతంస్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి, ప్రస్తుతం అధికార కూటమిలో భాగస్వామిగా ఉండటంతో పార్టీకి ఆదరణ పెరిగింది. రాబోయే 2026 స్థానిక సంస్థల ఎన్నికలనేపథ్యంలో క్షేత్రస్థాయిలో పోటీ మరింత తీవ్రరూపం దాల్చింది.ఈ పరిస్థితికి దారితీసిన ముఖ్య కారణాలు మరియు తాజా పరిణామాలు క్రింది విధంగా ఉన్నాయి. పాత కమిటీల రద్దు చేయడంతో కొత్త నియామకాలపై ఆశలు పెరిగాయి. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు వీలుగా జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల పాత కమిటీలను రద్దు చేశారు. త్వరలోనే నూతన సంస్థాగత కమిటీల నియామకం చేపట్టనుండటంతో, పదవుల కోసం దశాబ్ద కాలంగా కష్టపడిన పాత జనసైనికులతో పాటు కొత్తగా పార్టీలోకి వచ్చిన వారి మధ్య గట్టి పోటీ నెలకొంది. రాబోయే మున్సిపల్, పంచాయతీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది. ముఖ్యంగా గత ఎన్నికల త్యాగాలను గుర్తుచేస్తూ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కేడర్ డిమాండ్ చేస్తోంది. స్థానిక ఎన్నికల వ్యూహాలను పర్యవేక్షించేందుకు పవన్ కళ్యాణ్ ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక ప్యానెల్‌ను నియమించారు. దీనికి మంత్రి కందుల దుర్గేష్ సమన్వయకర్తగావ్యవహరిస్తున్నారు.పొత్తుల నేపథ్యంలో సీట్లు తగ్గుతాయన్న ప్రచారంపై పవన్ కళ్యాణ్ కేడర్‌కు స్పష్టతనిచ్చారు."మళ్లీ సీట్లు తగ్గిస్తామంటే కుదరదు" అని స్పష్టం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు తగినన్ని స్థానాలు దక్కాలని పట్టుబడుతున్నారు.ఒకవేళ ఒకే వార్డు లేదా స్థానంలో మిత్రపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరని పరిస్థితి వస్తే, స్నేహపూర్వక పోటీకైనా సిద్ధపడాలని, ఎక్కడా వెనక్కి తగ్గవద్దని నాయకులకు దిశానిర్దేశం చేశారు. సీట్ల కేటాయింపు మరియు అంతర్గత సర్దుబాట్ల విషయంలో కేడర్ అసంతృప్తికి లోనుకాకుండా ఉండేందుకు పార్టీ పీఏసీ చైర్మన్ మరియు మంత్రి నాదెండ్ల మనోహర్ నిరంతర సమీక్షలు జరుపుతున్నారు. సీట్ల కేటాయింపులపై తుది నిర్ణయం పూర్తిగా పవన్ కళ్యాణ్‌దేనని, కేడర్ అంతా క్రమశిక్షణతో ఎన్నికల సన్నద్ధతపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్టీ అధికారంలో ఉండటం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు భారీ స్పందన వస్తుండటంతో, జనసేనలో పదవుల కోసం అంతర్గత పోటీ ఆరోగ్యకరమైన స్థాయిని దాటి కొన్ని చోట్ల తీవ్రంగా మారుతోంది. అయితే కమిటీల పునర్వ్యవస్థీకరణ ద్వారా ఈ అసంతృప్తులను సర్దుబాటు చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. ఒక్కొక్క పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకూ ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది. వారిని సంతృప్తి పర్చడం అంత తేలిక కాదు. అందరినీ ఒప్పించి, మెప్పించడం పవన్ కళ్యాణ్ కు కత్తిమీద సాము వంటిదేనని అంటున్నారు.

# ఏపీలో మరో భారీ బీపీసీఎల్ ప్రాజెక్టు

విజయవాడ, అక్టోబరు 5, ఏపీకి పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. ఈ క్రమంలో మరో భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు కీలక అడుగు పడింది. ఆంధ్రప్రదేశ్‌లో భారీ పెట్టుబడితో చేపట్టనున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. నెల్లూరు జిల్లాలో రూ. లక్ష కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఈ మెగా రిఫైనరీ ప్రాజెక్ట్‌కు అవసరమైన పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయి. అయిదేళ్లలో మొత్తం పెట్టుబడులు రూ.1.5 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది. నెల్లూరు జిల్లా రామాయపట్నం సమీపంలో 96,862 కోట్లు వ్యయంతో సుమారు 5,200 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మించనుంది. ఏటా 9 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పాదక సామర్థ్యంతో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్‌లో పెట్రోల్, డీజిల్, వివిధ రకాల పెట్రోకెమికల్ ఉత్పత్తుల తయారీ చేపట్టనున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, ప్రాజెక్ట్ ప్రాంగణంలో 30 శాతం మేర గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయడానికి బీపీసీఎల్ ప్లాన్ రెడీ చేసింది.ఃఖఅఆ నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ చమురు శుద్ధి కర్మాగారం, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు పర్యావరణ, సీఆర్జెడ్ అనుమతులను పర్యావరణ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ మంజూరు చేసింది. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రామాయపట్నం పోర్టు సమీపంలో రూ.96,862 కోట్లు పెట్టుబడిగా పెట్టడానికి బీపీసీఎల్ అంగీకరించింది. ఆ తర్వాత పెట్రోకెమికల్ కాంప్లెక్స్ అభివృద్ధి చేయాలని నిర్ణయించడంతో మొత్తం పెట్టుబడి సుమారు రూ.1.50 లక్షల కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. బీపీసీఎల్ చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నాయి. పర్యావరణ అనుమతులు రావడంతో శంకుస్థాపన చేసేందుకు ప్రధాని కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నాయని సమాచారం. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని కావలి, గుడ్లూరు మండలాల పరిధిలో ఈ ప్లాంటు ఏర్పాటు చేస్తారు. ఈ ప్లాంట్ ఏడాదికి 9 మిలియన్ టన్నుల ముడిచమురు శుద్ధి చేయనుంది. పర్యావరణ పరిరక్షణ ప్లాన్స్ అమలు కోసమే బీపీసీఎల్ ప్రత్యేకంగా రూ.3,300 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 14 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేశారు. బీపీసీఎల్ రిఫైనరీ ప్లాంట్ ప్రారంభమైన తర్వాత 1,250 మందికి ప్రత్యక్షంగా, 3,750 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైన వివరాలను, బీపీసీఎల్ సమర్పించిన రిపోర్ట్స్ పరిశీలించిన తరువాత కేంద్ర పర్యావరణ శాఖకు చెందిన నిపుణుల కమిటీ ఈ అనుమతులను ఇచ్చింది. బీపీసీఎల్ చేపట్టనున్న ఈ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్స్ కాంప్లెక్స్ ప్రాజెక్టు నిర్మాణానికి రామాయపట్నం పోర్టు పరిధిలో మొత్తం 6000 ఎకరాలు కావాలని బీపీసీఎల్ కోరింది. గత ఏడాది అక్టోబరులోనే ఏపీ ప్రభుత్వం ఇందుకు అనుమతులు మంజూరు చేస్తూ ఇప్పటికే 4,500 ఎకరాలను ఏపీఐఐసీ సేకరించి బీపీసీఎల్ పేరిట రిజిస్టర్ చేసింది. ప్రాజెక్టుకు ప్రతిపాదించిన మొత్తం 6 వేల ఎకరాల భూమి కేటాయింపులు పరిశీలిస్తే.. 2,333 ఎకరాల్లో రిఫైనరీ అండ్ పెట్రో కెమికల్ యూనిట్, 1,085 ఎకరాల్లో అడ్మిన్ మెయింటెనెన్స్ అండ్ ప్రొడక్ట్ ట్యాంక్‌లు, 1,000 ఎకరాల్లో గ్రీన్ హెచ్2 రెన్యూవబుల్స్ యూనిట్లు, 800 ఎకరాల్లో క్రూడ్ ఆయిల్ టెర్మినల్, 787 ఎకరాల్లో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్‌లను బీపీసీఎల్ ఏర్పాటు చేయనుంది

# మళ్లీ బ్యాలెట్లతో ఎన్నికలకు ఖర్గే డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 5, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దేశవ్యాప్తంగా జరిగిన లోక్‌సభ , అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగా అక్రమమని, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా దేశంలోని ముఖ్యమంత్రులంతా అక్రమ ప్రక్రియ ద్వారానే పదవుల్లోకి వచ్చారని ఆరోపణలు చేశారు. ప్రస్తుత లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేసి, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో సరికొత్తగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగబద్ధ ఎన్నికల ప్రక్రియను ఇంత తీవ్రంగా కించపరిచే ప్రకటన దేశంలోని అత్యంత పురాతన జాతీయ పార్టీ అధ్యక్షుడి స్థాయి నుంచి రావడం విడ్డూరంగా మారింది. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వచ్చినప్పుడు ప్రజాస్వామ్యం గెలిచిందని, పరాజయం ఎదురైనప్పుడు వ్యవస్థలన్నీ మేనేజ్ అయిపోయాయని నిందించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్న విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే ఈసారి ఖర్గే ఏకంగా దేశంలోని యావత్ ఎన్నికల ప్రక్రియనే చట్టవిరుద్ధం అని ప్రకటించడంతో, పరోక్షంగా భారత రాజ్యాంగం, దేశ ప్రజల తీర్పునే ఆయన అవమానించినట్లయింది. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితాల సవరణ అంటూ సాకులు వెతుకుతూ, క్షేత్రస్థాయిలో వరుస ఓటములకు ఎన్నికల సంఘంపై నెపం నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటున్నారు. ఖర్గే చెప్పినట్లు దేశంలో జరిగిన ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే అయితే, ఆ వ్యవస్థ ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు కూడా అక్రమమే కావాలి. మరి అదే నిజమైతే, కాంగ్రెస్ పార్టీ తన వాదనల్లో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే చేతల్లో చూపించాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోనూ ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు ఎన్నికైంది ఇదే ఈవీఎంల ద్వారా, ఇదే ఎన్నికల సంఘం పర్యవేక్షణలోనే. మరి ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ సాధించిన విజయాలు కూడా అక్రమమైనవేనా అన్న ప్రశ్నకు ఆ పార్టీ నేతలు ఏం సమాధానం చెబుతారు? కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యంపై, దేశ ప్రజల ముందు తమ వైఖరిపై నిజాయితీ ఉంటే.. ఇతరుల రాజీనామాలను డిమాండ్ చేయడానికి ముందుగా తాము పాలించే రాష్ట్రాల్లో నైతిక బాధ్యతను చాటుకోవాలి. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయించి, కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో రాజీనామాలు చేయించాలి. మేము ఈ ఎన్నికల ఫలితాలను గుర్తించడం లేదు, అందుకే మా పదవులను త్యజించి బ్యాలెట్ పేపర్ ఎన్నికలను కోరుతున్నాం అని తమ ప్రభుత్వాలను రద్దు చేసినప్పుడే ఖర్గే వాదనలకు దేశంలో కనీస విశ్వసనీయత లభిస్తుంది. అధికారంలో ఉన్న రాష్ట్రాల గద్దెలను అంటిపెట్టుకుని ఉంటూ, కేంద్రంలోని ప్రభుత్వంపై మాత్రం అక్రమం అనే ముద్ర వేసి లోక్‌సభ రద్దును కోరడం పూర్తిగా రాజకీయ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం. కాంగ్రెస్ గెలిస్తే ప్రజాతీర్పు, ఓడిపోతే వ్యవస్థల కుట్ర అనే కుంటిసాకులు ఇక ఏమాత్రం ప్రజాక్షేత్రంలో చెల్లవు. కాంగ్రెస్ హైకమాండ్ నిజంగానే ప్రస్తుత ఎన్నికల వ్యవస్థను తిరస్కరిస్తే.. ముందుగా తమ సొంత రాష్ట్రాల్లో అధికారాన్ని వదులుకుని రాజీనామాలతో మొదలుపెట్టాలి. అప్పుడు మాత్రమే వారి పోరాటానికి నైతిక బలం చేకూరుతుంది.

# సూర్యాపేట జిల్లాలో "గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ - క్యూవిఎస్ఈ" పేరుతో భారీ ట్రేడింగ్ మోసం

సూర్యాపేట జిల్లాలో భారీ సైబర్ మోసం నమోదయింది. గ్లోబల్ ఇన్వేస్ట్ మెంట్ క్యూవిఎస్ఈ" పేరిట జరిగిన మోసం బయటపడింది. రోజువారి చెల్లింపులు, అకర్షణీయ కమిషన్లు అనగానే జనాలు ట్రాప్ లో పడ్డారు. యాప్లో ఎంట్రీకి రూ.50 వేల డిపాజిట్. రోజుకు 5 డాలర్లు చెల్లిస్తామంటూ బురిడీ కొట్టారు. కొత్త సభ్యుడిని చేర్పిస్తే రూ.7,500 కమిషన్ ఇస్తామనడంతో కమిషన్ల కోసం దళారులు సభ్యులను భారీగా చేర్పించారు. గ్రామీణ ప్రజలే టార్గెట్ గా దందా నడిచింది. నమ్మి పెట్టుబడి పెట్టిన 110 మంది బాధితులు బయటపడ్డారు. ఒక్క నూతనకల్ గ్రామం నుంచే రూ.30 లక్షలు సైబర్ నేరస్తుల ఖాతాల్లోకి వెళ్లినట్టు తెలుస్తోంది.."తక్కువ పెట్టుబడి - ఎక్కువ రాబడి" మాటలు నమ్మొద్దని ఎస్పీ నరసింహ హెచ్చరించారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు, 7 అండర్ పాస్ ల ప్రతిపాదన రద్దు వాటి స్థానంలో ఒకే 6 లేన్ల ఫ్లైఓవర్: జీహెచ్ఎంసి

హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు, 7 అండర్ పాస్ ల ప్రతిపాదనను జీహెచ్ఎంసి రద్దు చేసింది. దాని స్థానంలో ఒకే ఆరు లైన్ల ఫ్లై ఓవర్ ను ప్రతిపాదించింది. కొత్త ఫ్లైఓవర్ రూట్ను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి నాగార్జున సర్కిల్ వరకు 4.4 కి.మీ. 6 లేన్ల సింగిల్ ఫ్లైఓవర్, బంజారాహిల్స్ రోడ్ నెం.10 నుంచి 12 వరకు ఒక అండర్పాస్ నిర్మించనున్నారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్వే శాశ్వతం చేయాలని ప్రభుత్వ ఆదేశం. డివైడర్లు తగ్గించి సిక్స్ లేన్ ప్రతిపాదన ముందుకొచ్చింది. కొత్త నిర్ణయంతో సుమారు ?400 కోట్ల ఖర్చు తగ్గిందని కమిషనర్ అన్నారు.

# బీజేపీ బూచి రాజకీయాలకు ముగింపు

చెన్నై, అక్టోబరు 5, తమిళనాడు రాజకీయాలు ఎప్పుడూ దేశ రాజకీయాలకు భిన్నమైన వైఖరితో నడుస్తుంటాయి. ద్రవిడ భావజాలం, స్వయంప్రతిపత్తి నినాదాలతో దశాబ్దాలుగా కేంద్రంలోని బీజేపీని బద్ధ శత్రువుగా చిత్రీకరిస్తూ నడిచిన తమిళ రాజకీయం.. ఇప్పుడు ఊహించని మలుపు తిరిగింది. ఒకప్పుడు బీజేపీని , కాషాయ రాజకీయాలను తీవ్రంగా వ్యతిరేకించడమే తమిళనాడులో గెలుపు మంత్రంగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ భావజాలం కనుమరుగై, అన్ని ప్రధాన శక్తులూ కేంద్రంతో ఘర్షణను పక్కనపెట్టి వ్యూహాత్మక సర్దుబాట్ల వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా ఇప్పుడు బీజేపీపై బాహాటంగా యుద్ధం ప్రకటించే స్థితిలో లేకపోవడం సరికొత్త రాజకీయ వాస్తవికతను ఆవిష్కరిస్తోంది.

ఒకవైపు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే మళ్లీ అధికారికంగా ఎన్డీయే గూటికి చేరి బీజేపీతో పొత్తును కొనసాగిస్తుండగా.. అధికారం కోల్పోయిన ద్రవిడ మున్నేట్ర కళగం వైఖరిలో వచ్చిన విస్మయకర మార్పు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఓటమి ఎదురైన వెంటనే కాంగ్రెస్‌తో బంధాన్ని తెంచుకుని దూరంగా జరిగిన డీఎంకే.. ఇప్పుడు బీజేపీపై ఒక్క విమర్శ కూడా చేయకుండా పూర్తిగా మౌనముద్ర దాల్చింది. సనాతన ధర్మం, హిందీ వ్యతిరేకత, కేంద్ర నిధుల వివక్ష అంటూ గతంలో రోజూ విరుచుకుపడే ఉదయనిధి స్టాలిన్ వంటి దూకుడు నేతలు సైతం ఇప్పుడు కేంద్రంపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయకుండా నోరు కట్టేసుకున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల భయం, ద్రవిడ ఓటు బ్యాంకులో మార్పులు డీఎంకేను బీజేపీపై సైలెంట్ అయ్యేలా ఒత్తిడి చేశాయన్నది బహిరంగ రహస్యం. మరోవైపు నూతన రాజకీయ శక్తిగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తలపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే తీరు మరింత ఆసక్తికరంగా ఉంది. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర పార్టీల మద్దతుతో సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్ పేరిట సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నప్పటికీ.. విజయ్ జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కూటమి ప్రాబల్యంలోకి వెళ్లలేదు. ఢిల్లీ వేదికగా ఇండియా కూటమి కేంద్ర ఎన్నికల సంఘంపై సాగిస్తున్న సేవ్ డెమోక్రసీ ఉద్యమానికి గానీ, ఈవీఎంల వ్యతిరేక ప్రచారాలకు గానీ విజయ్ ప్రభుత్వం ఎలాంటి మద్దతు ప్రకటించకపోవడం గమనార్హం. కాంగ్రెస్‌ను తన కూటమిలో ఒక భాగస్వామిగా మాత్రమే ఉంచుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో ఎటువంటి ఘర్షణాత్మక వైఖరి లేకుండా సమదూర సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో తమిళనాడు ఎన్నికల్లో బలంగా పనిచేసిన యాంటీ-బీజేపీ సెంటిమెంట్ ఇప్పుడు తన పదును పూర్తిగా కోల్పోయింది. అన్నాడీఎంకే పొత్తుతో ఉండగా, అధికారం కోల్పోయిన డీఎంకే రాజీ ధోరణిలోకి వెళ్లిపోయింది. అటు కొత్తగా అధికారంలోకి వచ్చిన విజయ్ టీవీకే కేంద్రంతో ఘర్షణ పడే సాహసం చేయడం లేదు. ఈసీ వ్యవహారాలు, కేంద్ర విధానాలపై తమిళనాడు పార్టీలు గళం విప్పకపోవడం.. ద్రవిడ ఉద్యమ పునాదుల్లో సిద్ధాంతాల కంటే అధికార మనుగడ, లబ్ధి మాత్రమే మిగిలాయని నిరూపిస్తోంది. ఒకప్పుడు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్న బీజేపీ.. నేడు తమిళనాట తన వ్యతిరేకతను పూర్తిగా పలుచన చేసి, రాష్ట్ర రాజకీయాలను తన నియంత్రణలోకి తెచ్చుకోవడంలో తెరవెనుక వ్యూహాత్మక విజయం సాధించిందని అనుకోవచ్చు.

# ఘనంగా అశోక్ సింఘాల్ శత జయంతి వేడుకలు

హైదరాబాద్ లో విశ్వహిందూ పరిషత్ అగ్రనేత దివంగత అశోక్ సింగల్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అశోక్ సింగల్ శత జయంతి వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజ సంఘటితం కోసం మరియు ధార్మిక చైతన్యం కోసం అయోధ్య శ్రీరామ జన్మభూమి ఉద్యమంలో అశోక్ సింగల్ పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అశోక్ సింగల్ పాత్ర పోషించిన గురించి తెలిపారు. 25 లక్షల మందితో ప్రోగ్రాంను నిర్వహించడాన్ని కొనియాడారు . శ్రీరామ జన్మభూమి ఏర్పాటు చేయడంలో అశోక్ సింగల్ పాత్ర గణనీయమైందని అన్నారు

# క్రికెటర్ తిలక్ వర్మకు ఘన స్వాగతం

హైదరాబాద్ 2026 ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకంతో మెరిసిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నాడు. విమానాశ్రయంలో తిలక్ వర్మకు అభిమానులు, క్రీడాభిమానులు ఘన స్వాగతం పలికారు.

# పోరు బాట పట్టిన ఫీల్డ్ అసిస్టెంట్లు

తాడేపల్లి సోమవారం నాడు తాడేపల్లికి ఫీల్డ్ అసిస్టెంట్లు భారీగా చేరుకున్నారు. సామూహిక రాయబారం పేరుతో ఛలో పంచాయతీ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాకు ఫీల్డ్ అసిస్టెంట్లు పిలుపునిచ్చారు. పెండింగ్ బకాయిల విడుదల, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత ప్రధాన డిమాండ్ చేసారుజ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్నా కు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు పంచాయతీ కార్యాలయం వద్ద భారీగా మోహరించారు.

# అక్బరుద్దీన్ రాజకీయ సన్యాసం..



హైదరాబాద్, అక్టోబరు 5, హైదరాబాద్ పాతబస్తీ రాజకీయాల్లోనూ, ఎంఐఎం శాసనసభా పక్ష నేతగానూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ? వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకపోవచ్చంటూ స్వయంగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. తన విద్యాసంస్థ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాకు వయస్సు అయిపోయింది, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు, అసలు పోటీ చేయాలనే ఆలోచన కూడా నాకు లేదు అని ఆయన సంచలన ప్రకటన చేశారు. అక్బరుద్దీన్ ఈ నిర్ణయానికి రావడం వెనుక ప్రధాన కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని చెప్పుకోవచ్చు. 2011లో బార్కాస్‌లో ఆయనపై జరిగిన దాడి అనంతరం ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడింది. రెండు, మూడు సార్లు ఆయన పరిస్థితి విషమం అనే ప్రచారం జరిగింది. గత కొన్నేళ్లుగా వెన్నునొప్పి, ఇతర అంతర్గత ఆరోగ్య సమస్యలతో నిరంతరం వైద్య సంరక్షణలో ఉంటున్న ఆయన, నిరంతర ప్రచార ఒత్తిడిని , అసెంబ్లీలో సుదీర్ఘ రాజకీయ కసరత్తును తట్టుకోవడం శారీరకంగా సవాలుగా మారిందని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు పాతబస్తీలో ఓవైసీ కుటుంబ తదుపరి తరం ఫీల్డులోకి రాబోతోందని చెబుతున్నారు. చంద్రాయణగుట్ట నియోజకవర్గం దశాబ్దాలుగా ఓవైసీ కుటుంబానికి కంచుకోటగా ఉంది. అక్బరుద్దీన్ స్థానంలో ఆయన కుమారుడు నూరుద్దీన్ ఓవైసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దింపేందుకు రంగం సిద్ధమవుతోందనే చర్చ జోరందుకుంది. పాతబస్తీ ఓటర్లకు నూరుద్దీన్‌ను పరిచయం చేస్తూ, అక్బరుద్దీన్ వెనుక ఉండి మార్గదర్శకత్వం వహించే దిశగా పార్టీ నాయకత్వం ప్రణాళిక రచిస్తున్నట్లు సమాచారం. వయసు అయిపోయింది అనే కారణం అయితే.. ఆయన సోదరుడు అసదుద్దీన్.. అక్బరుద్దీన్ కంటే పెద్ద. మరి ఆయనేం అనుకోవాలన్న ప్రశ్నలు వస్తున్నాయి. తాను కేవలం 12వ తరగతి వరకే చదివానని చెప్పడానికి ఏమాత్రం సిగ్గుపడనని ఎమ్మెల్యే అక్బరుబ్బీన్ అన్నారు. తక్కువ చదువు చదివినప్పటికీ, ఎంతో కీర్తి ప్రతిష్ఠలు సంపాదించడంతో పాటు ఎన్నో ఒవైసీ విద్యాసంస్థల భవనాలను నిర్మించినందుకు గర్వంగా ఉందన్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే తన పరువు తీయడానికి, ఇబ్బందులకు గురిచేయడానికి రకరకాల కుట్రలు చేస్తున్నారని, కానీ తాను ఎవరి ముందూ తలవంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ దేశం, ఈ గడ్డ అందరిదని, ఇక్కడ ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉన్నాయని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకవేళ తాను భౌతికంగా ఉన్నా, లేకపోయినా తాను నెలకొల్పిన ఒవైసీ విద్యాసంస్థల భవనాల్లో తన గళం శాశ్వతంగా నిలిచిపోతుందని అక్బరుద్దీన్ ఒవైసీ భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయాలు, ఇక్కడి మిగతా వ్యవహారాలు అన్నింటినీ వదిలేసి మక్కాలోనే ఉండిపోవాలని ఉందన్నారు.

మక్కాలోనే కన్నుమూయాలనేది తన చివరి కోరికని ప్రసంగంలో తెలిపారు. 2024లో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఒవైసీ సోదరులను ఎలా చంపుతారో తెలియదంటూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలం రేపాయి. అయితే అసెంబ్లీ బయటా, లోపలా ఎంతో డేరింగ్ అండ్ డాషింగ్ గా వ్యవహరించే అక్బరుద్దీన్.. తాను ముసలివాడినయ్యానని, వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదోనని చెప్పడం. తాను ఉన్నా, లేకపోయినా ఒవైసీ విద్యాసంస్థల భవనాల్లో తన గళం శాశ్వతంగా ఉంటుందంటూ భావోద్వేగానికి లోనవడం హాట్ టాపిక్ అవుతోంది. ఎంతో ఆవేశంగా వ్యవహరించే అక్బరుద్దీన్ ఇలా కూడా మాట్లాడతారా అని చర్చించుకుంటున్నారు. హిజాబ్ మన ఆయుధం అని.. ఎవరు వ్యతిరేకించినా వదలకూడదని హైదరాబాద్ పాతబస్తీ యువతులకు అక్బరుద్దీన్ ఒవైసీ సూచించారు. హిజాబ్‌తోనే జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, కష్టపడి పైకి రావాలని ఒవైసీ విద్యాసంస్థల విద్యార్థినులకు సూచించారు.

# ఎల్ నినో ఎఫెక్ట్... కొత్త జాబ్ కార్డు రెడీ

హైదరాబాద్, అక్టోబరు 5, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త జాబ్‌కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. వీబీ జీరాంజీ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి 15 రోజుల్లోనే కార్డులు అందించాలని ఆదేశించింది. ఇప్పటికే 18 జిల్లాల్లోని 265 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించారు. పంటల సాగు తగ్గడంతో కూలీలకు పనులు, ఆదాయం తగ్గిన నేపథ్యంలో ప్రతి గ్రామంలో రోజుకు 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీబీ జీరాంజీ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి జాబ్‌కార్డులు త్వరగా జారీ చేయాలని నిర్ణయించింది. కొత్త దరఖాస్తుదారులకు 15 రోజుల్లోనే జాబ్‌కార్డు అందించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే 18 జిల్లాల్లోని 265 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో పంటల సాగు తగ్గింది. దీంతో వ్యవసాయ పనులపై ఆధారపడే కూలీలకు పనిదినాలు తగ్గి ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం నిర్ధారించింది.ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ప్రస్తుత జాబ్‌కార్డుదారులతో పాటు కొత్తగా ఉపాధి కోరుకునే వారిని కూడా నమోదు చేయాలని సూచించింది. గ్రామాల్లో ఉపాధి అవసరమున్న కుటుంబాలను గుర్తించి వారికి పనులు కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రతి గ్రామం నుంచి రోజుకు 100 నుంచి 150 మందికి ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. వ్యవసాయ పనులు తగ్గిన సమయంలో గ్రామీణ కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా ఉపాధి హామీ పనులు అందుబాటులో ఉండేలా అధికారులు ఏర్పాట్లు చేయనున్నారు. ముఖ్యంగా కరవు ప్రభావిత మండలాల్లో ఉపాధి కల్పనకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో 52.46 లక్షల కుటుంబాలకు చెందిన 1.08 కోట్ల మంది జాబ్‌కార్డులు కలిగి ఉన్నారు. వీరికి కొనసాగుతున్న ఉపాధి అవకాశాలతో పాటు కొత్తగా పనులు కోరుకునే కుటుంబాలను కూడా పథకంలోకి తీసుకురావడం ద్వారా కరవు పరిస్థితుల్లో ఆదాయ నష్టాన్ని కొంతమేర తగ్గించాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా ఉంది.18 ఏళ్లు నిండిన గ్రామీణులు జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం నిర్దిష్ట దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి ఆధార్‌కార్డు, ఫొటోను జత చేయాలి. సంబంధిత పత్రాలతో దరఖాస్తును గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలి.

కార్యదర్శి దరఖాస్తును పరిశీలించిన అనంతరం మండల కార్యాలయానికి పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో దరఖాస్తు, సంబంధిత పత్రాలను పరిశీలించి అర్హతను నిర్ధారిస్తారు. అనంతరం జాబ్‌కార్డు జారీ చేస్తారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి ఈ ప్రక్రియను వేగవంతం చేసి 15 రోజుల్లోనే కార్డు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. వర్షాభావ పరిస్థితుల్లో వ్యవసాయ పనులు తగ్గినప్పటికీ గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండేలా చేయడం ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ముఖ్యంగా కరవు ప్రభావిత ప్రాంతాల్లో స్థానికంగా పనులు కల్పించడం ద్వారా కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే అవసరాన్ని తగ్గించే అవకాశం ఉంది.

# కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే సక్సెస్

## 1,090 కోట్ల స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల రద్దు

హైదరాబాద్, అక్టోబరు 5, హైదరాబాద్ కేబీఆర్ పార్కు చుట్టూ ఏడు కూడళ్లలో చేపట్టాలని భావించిన రూ.1,090 కోట్ల స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల ప్రాజెక్టును జీహెచ్‌ఎంసీ రద్దు చేసింది. వన్‌వే విధానం అమలు చేసిన తర్వాత ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడంతో భారీ వ్యయంతో నిర్మాణాలు చేపట్టడం అవసరం లేదని ప్రభుత్వం భావించింది. జూబ్లీ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు గేట్, ముగ్గా జంక్షన్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో పనులను నిలిపివేశారు. కాంట్రాక్టర్లు కేఎన్‌ఆర్, మేఘాతో చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేశారు. ఇదే సమయంలో పంజాగుట్ట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు కొత్త ఎలివేటెడ్ కారిడార్‌కు మార్గం సుగమమైంది.హైదరాబాద్ నగరానికి కీలకమైన కేబీఆర్ పార్కు చుట్టూ ఏడు ప్రధాన కూడళ్లలో చేపట్టాలని ప్రతిపాదించిన స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి బ్రేక్ పడింది. మొత్తం రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా చేపట్టిన ఈ పనులను రద్దు చేయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. నిర్మాణ పనులు ప్రారంభిస్తే కొంతకాలం పాటు నగరంలోని ప్రధాన మార్గాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడే అవకాశం ఉండటంతో అధికారులు ప్రత్యామ్నాయంగా వన్‌వే విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు.నెల రోజుల క్రితం అమలు చేసిన వన్‌వే విధానంతో మొదట్లో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. అయితే ఒకట్రెండు రోజుల తర్వాత పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. మూడో రోజు నుంచి ప్రధాన సిగ్నళ్ల వద్ద ఎక్కువసేపు నిరీక్షించాల్సిన అవసరం లేకుండా వాహనాలు సాఫీగా కదలడం ప్రారంభించాయి. దీంతో కేబీఆర్ పార్కు చుట్టుపక్కల ట్రాఫిక్ సమస్యను భారీ నిర్మాణాలు చేపట్టకుండానే పరిష్కరించే అవకాశం ఉందని అధికారులు భావించారు.ట్రాఫిక్ రద్దీ మెరుగుపడిన నేపథ్యంలో వందల కోట్ల రూపాయలు వెచ్చించి స్టీల్ బ్రిడ్జీలు, అండర్‌పాస్‌లు నిర్మించడం అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది.పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీహెచ్‌ఎంసీ ప్రత్యేక అధికారి జయేశ్‌రంజన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.జూబ్లీ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు గేట్, ముగ్గా జంక్షన్, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి పరిసరాలతో పాటు ఇతర కూడళ్లలో ప్రతిపాదించిన నిర్మాణాలను రద్దు చేయాలని నిర్ణయించారు. ఆయా పనుల కోసం కేఎన్‌ఆర్, మేఘా సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసేందుకు కూడా స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది. దీంతో కేబీఆర్ పార్కు చుట్టూ భారీ నిర్మాణాలతో ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన పాత ప్రణాళికకు తెరపడింది.ఇదే సమయంలో పంజాగుట్ట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పంజాగుట్ట ఎన్‌ఎఫ్‌సీఎల్ కూడలి నుంచి జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ రోడ్డును, అంటే జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36ను కలుపుతూ ఆరు లైన్ల పైవంతెన నిర్మించనున్నారు. ఈ కారిడార్ సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవు ఉండనుంది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 3లోని ముఫకంజా విద్యాసంస్థల సమీపంలో పైవంతెనపైకి ఎక్కే వాహనాలు నేరుగా జూబ్లీ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ కిందకు చేరుకునేలా డిజైన్ రూపొందించనున్నారు. అదే విధంగా చెక్‌పోస్టు మెట్రో స్టేషన్ వద్ద కారిడార్‌పైకి ఎక్కే వాహనాలు ముఫకంజా కాలేజీ ప్రాంతంలో దిగేలా ఏర్పాట్లు చేయనున్నారు.బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1 వైపు వెళ్లే వాహనాల కోసం ఎలివేటెడ్ కారిడార్ నుంచి జలగం వెంగళరావు పార్కు వరకు ప్రత్యేక ర్యాంపును నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. ప్రస్తుతం డిజైన్ల రూపకల్పన పూర్తికావాల్సి ఉండటంతో ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం, నిర్మాణ విధానం, ఇతర సాంకేతిక అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కేబీఆర్ పార్కు చుట్టూ ప్రతిపాదించిన పాత ప్రాజెక్టు రద్దు కావడంతో కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ బాధ్యతను జీహెచ్‌ఎంసీ మేఘా సంస్థకు అప్పగించింది.ఈ మార్పుతో భారీ స్థాయి కూడళ్ల అభివృద్ధికి బదులుగా ట్రాఫిక్ రద్దీ వేగవంతం చేసే ప్రత్యామ్నాయ మౌలిక వసతులపై దృష్టి సారించినట్లైంది. ముఖ్యంగా పంజాగుట్ట?బంజారాహిల్స్?జూబ్లీ చెక్‌పోస్టు మార్గంలో సిగ్నల్ ఆధారిత ట్రాఫిక్‌ను తగ్గించి, వాహనాల నిరంతర రాకపోకలకు అనువైన కారిడార్ ఏర్పాటు చేయడమే కొత్త ప్రణాళిక ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# కూకట్‌పల్లి 286 ఎకరాల భూ వివాదం

హైదరాబాద్, అక్టోబరు 5, కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని 286 ఎకరాల భూమిపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. 1961లో మధ్యతరగతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ భూమిలో ప్లాట్ల కోసం ఒప్పందాలు చేసుకుంది. అనంతరం కోర్టు ప్రక్రియ ద్వారా 167 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. మిగిలిన 119 ఎకరాలపై వివాదం కొనసాగుతోంది. భూములపై హక్కుల విషయంలో పలు పక్షాలు వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తమ స్థలాల్లో జోక్యం, ప్రహరీ నిర్మాణాలు, ఒత్తిళ్లపై సొసైటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.భాగ్యనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ 1961లో చిరుద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు కలిసి ఏర్పాటు చేసుకున్నారు.

రాజధాని నగరంలో తమ కుటుంబాలకు సొంత స్థలాలు ఉండాలనే ఉద్దేశంతో సొసైటీని ఏర్పాటు చేసినట్లు సభ్యులు చెబుతున్నారు. అనంతరం కూకట్‌పల్లి సర్వే నంబర్ 1007లోని 286 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు అప్పటి హక్కుదారు నవాబ్ రియాజ్ యార్ జంగ్ వారసులతో ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం.అయితే భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం చోటుచేసుకుంది. చివరకు 1991 నుంచి 1998 మధ్య కోర్టు ప్రక్రియ ద్వారా 70 ఎకరాలు, 50 ఎకరాలు, 25 ఎకరాలు, 22 ఎకరాల చొప్పున మొత్తం 167 ఎకరాలు సొసైటీకి రిజిస్టర్ అయినట్లు సభ్యులు చెబుతున్నారు. మిగిలిన 119 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగలేదు. ఈ భూముల్లో కొంత భాగంలో సొసైటీ సభ్యులు ఇప్పటికే ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. మరికొంత భూమి ఖాళీగా ఉంది.మాదాపూర్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగాయి. హైటెక్ సిటీకి సమీపంలో ఉన్న కూకట్‌పల్లి ప్రాంతంలో భూములకు డిమాండ్ పెరగడంతో సొసైటీ భూములపై కూడా వివాదం ముదిరిందని సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రత్యామ్నాయ దాక్యుమెంట్లు సృష్టించి భూములపై హక్కులు పొందేందుకు ప్రయత్నాలు జరిగాయని వారు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి తుది నిర్ధారణ న్యాయస్థానాల తీర్పులు, అధికారిక రికార్డుల ఆధారంగానే జరగాల్సి ఉంది.సొసైటీ సభ్యుల ఆరోపణల ప్రకారం, పాత భూ లావాదేవీలకు సంబంధించి కొన్ని ప్రత్యామ్నాయ పత్రాలు తెరపైకి వచ్చాయి. జంగ్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల పేర్లు, పాత ఒప్పందాలు, ఇతర సంస్థలకు భూముల బదలాయింపునకు సంబంధించిన పత్రాలను చూపిస్తూ హక్కులు వాదిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అయితే సొసైటీ సభ్యులు ఈ పత్రాల చెల్లుబాటుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ రికార్డుల్లో సంబంధిత పేర్లకు ఆధారాలు లేవని కూడా వారు చెబుతున్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఈ వివాదం మరింత సంక్లిష్టంగా మారిందని సొసైటీ సభ్యులు పేర్కొంటున్నారు. తమకు సంబంధించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, అధికారులను ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు భూముల హక్కులపై వివిధ పక్షాలు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో వివాదం కోర్టుల్లో కొనసాగుతోంది.ప్రస్తుతం 286 ఎకరాల భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. దీనివల్ల దశాబ్దాల క్రితం స్థలాలు కొనుగోలు చేసిన కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఇళ్లలో నివసిస్తున్నవారితో పాటు ఖాళీ స్థలాలు కలిగి ఉన్నవారూ తమ ఆస్తుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వృద్ధులు కావడం, మరికొందరు మరణించడంతో వారి వారసులు న్యాయపోరాటం కొనసాగించాల్సి వస్తోందని సభ్యులు అంటున్నారు.ఈ భూముల విలువ ప్రస్తుతం ఎకరాకు వందల కోట్ల రూపాయల స్థాయిలో మె?త్తంగా 50 వేల కోట్ల వరకు ఉందని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. అందువల్ల 286 ఎకరాల ఆస్తి విలువ భారీగా ఉంటుందని పేర్కొంటున్నారు. ఇదే కారణంగా భూములపై హక్కుల వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు కొందరు సభ్యులతో మధ్యవర్తిత్వం ద్వారా రాజీ ప్రయత్నాలు జరుగుతున్నాయని సొసైటీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 22 ఎకరాలకు సంబంధించి సెటిల్‌మెంట్ జరిగినట్లు సమాచారం ఉందని, మిగిలిన సభ్యులపైనా ఇలాంటి ఒత్తిడి తీసుకువస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ కు సవాల్ గా ఎమ్మెల్సీ ఎన్నికలు

వరంగల్ అక్టోబరు 5, తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ కు సవాల్ గా మారనున్నాయి. ఇద్దరు రెడ్డి సామాజికవర్గం అభ్యర్థులను ప్రకటించడం కొంత ఇబ్బందిగా మారనుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రెండు పట్టభద్రుల అయితే రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ నాయకత్వం, ప్రధాన ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తుగా పావులు క ద ం ఎ ు తో ం ది . మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్, వరంగల్?ఖమ్మం?నల్గొండ స్థానాల్లో ఇద్దరు అభ్యర్థులను కాంగ్రెస్ ముందుగానే ప్రకటించింది. ఇది బీసీల్లో ఒకింత అసంతృప్తికి కారణమయ్యాయని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. గెలుపు గుర్రాలే లక్ష్యంతో అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ అన్ని సమయాల్లో సామాజికవర్గం, ఆర్థిక పరిస్థితులు ఉపయోగపడవని కొందరు గుర్తు చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రధాన వ్యూహాలు మాత్రం పకడ్బందీగానే ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.అందరికంటే ముందే అభ్యర్థుల ప్రకటించడం ఒకింత కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, ప్రత్యర్థి పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్ ప్రచారంలో ముందడుగు వేసింది. ఏఐసీసీ ఆమోదంతో రెండు స్థానాలకు బలమైన అభ్యర్థులను ఖరారు చేసింది. మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానానికి టీపీసీసీ మీడియా వింగ్‌లో పనిచేసిన సామ రామ్మోహన్ రెడ్డిని, వరంగల్?ఖమ్మం?నల్గొండ స్థానానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని ఎంపిక చేసింది. ఇద్దరూ ఆర్థికంగా బలమైన నేతలే కావడంతో పాటు ఆ యా ప్రాంతాల్లో పట్టున్న నేతలుగా గుర్తింపు పొందడం తమకు కలిసి వచ్చే అంశంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. రెండు స్థానాల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అన్ని వ్యూహాలను సిద్ధం చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు మంత్రులను ఇన్ ఛార్జులుగా నియమించారు. సామాజిక సమీకరణాల కంటే గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇచ్చినట్లు పార్టీ నాయకత్వం తెలిపింది. ఈ ఎన్నికల్లో కేవలం సామాజిక సమీకరణాలను మాత్రమే కాకుండా పట్టభద్రుల్లో అభ్యర్థులకు ఉన్న వ్యక్తిగత బలం, నెట్‌వర్క్, ప్రచార సామర్థ్యం మరియు గెలిచే అవకాశాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ఇరు స్థానాల్లోనూ రెడ్డి సామాజికవర్గానికి సీట్లు కేటాయించడంపై బీఆర్ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలుపు ఓటర్ల నమోదుపైనే ఆధారపడి ఉంటుందని గ్రహించిన కాంగ్రెస్, రెండు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 7 లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. యువతను, కొత్తగా డిగ్రీలు పూర్తి చేసిన ఓటర్లను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చేర్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది.శాసనసభ్యులు , పార్లమెంట్ సభ్యులు , నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, డీసీసీ అధ్యక్షులు మరియు కార్పొరేషన్ ఛైర్మన్లను క్షేత్రస్థాయిలోకి దించి ఓటర్ల నమోదు మరియు ప్రచార బాధ్యతలను అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ నాయకత్వం నిర్ణయించింది. ముఖ్యంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో బీఆర్ఎస్ బలంగా ఉన్నందున, హైదరాబాద్-రంగారెడ్డి రీజియన్‌పై కాంగ్రెస్ ప్రత్యేక నిఘా పెట్టింది. నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే అవకాశం ఉన్నందున, ఉద్యోగ నోటిఫికేషన్లు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పాజిటివ్ ఓటింగ్ సాధించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది.

# కోల్డ్ స్టోరేజి లో భారీ అగ్ని ప్రమాదం

వరంగల్ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల మార్కెట్ ఎదుట గల చంద్ర కిరణ్ కోల్డ్ స్టోరేజ్ సమీపంలో ఉన్న ప్లాస్టిక్ స్క్రాప్ గోదాములో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు భారీగా ఎగసి పడ్డాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనత ఎస్టీఆర్ నగర వాసులు తీవ్ర భయాందోళనలో పడ్డారు. సుమారు 50 లక్షల అస్య నష్టం వాటిలినట్లు సమాచారం

# గంజాయి స్వాధీనం

పటాన్ చెరు సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2.3 కిలోల ఎండు గంజాయి పట్టుపడింది. పటాన్చెరు పట్టణంలో 2.3 కిలోల ఎండు గంజాయి పట్టుకొని,ఓ వ్యక్తిని పటాన్ చెరు ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసారు.

ఎక్సైజ్ సీఐ శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పటాన్చెరు పట్టణంలోని జెపి కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో బీరంగూడ కు చెందిన ఇపాటి వంశీ నీ అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి సుమారు 2.3 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు

# ఓటును తొలగించడం రాజ్యాంగ విరుద్ధం

## - దానం నాగేందర్



ఓటు హక్కును తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఎమ్మెల్యేగా అనార్హత వేటు పడడంతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో దానం సుడిగాలి పర్యటన చేస్తున్నారు. స్థానిక వాసులతో సమావేశం అవుతూ సమస్యల పరిష్కారం పై దృష్టి సారించారు. కుందన్బాగ్ మెథరిస్ట్ కాలనీ, ఉమా నగరాల్లో స్థానిక కాలనీవాసులతో సమావేశం అయినా దానం అక్కడి సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేయడంతో వాటర్ వర్క్స్ అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ దేశవతంగా ఓటు చోరీ జరగడం విచారకరమని అన్నారు. వ్యక్తులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కు తొలగినట్లు గుర్తిస్తే తక్షణమే అధికారులను ఓటును తిరిగి తీసుకోవాలని సూచించారు. ఓటు హక్కు లేని వారు ప్రశ్నించే హక్కు కోల్పోతారని అన్నారు. ఓట్ల తొలగింపు పై నియోజకవర్గ ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. విజయ రెడ్డి పిటిషన్ పై గతంలోనే తాను అఫిడవిట్ దాఖలు చేసినట్టు చెప్పారు.

# సిరిసిల్ల పూర్తయింది... ఇక సిద్ధిపేట....



మెదక్, అక్టోబరు 5 ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాల్లో గులాబీ పార్టీ బలమైన అడ్డాగా ఉన్న నియోజకవర్గాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిరిసిల్ల సభ తర్వాత తన తదుపరి పొలిటికల్ టార్గెట్‌గా సిద్ధిపేటను ఎంచుకోవడం తెలంగాణ రాజకీయంలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లపై నిధుల వర్షం కురిపిస్తూనే రాజకీయ విమర్శలతో దాడి చేసిన సీఎం రేవంత్, ఇప్పుడు బిఆర్ఎస్ ట్రబుల్ షూటర్ హరీష్ రావు స్వక్షేత్రమైన సిద్ధిపేటలో భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్నారు. అయితే, సిరిసిల్ల రాజకీయ సమీకరణలతో పోలిస్తే సిద్ధిపేట గడ్డపై బిఆర్ఎస్‌ను ఢీకొట్టడం కాంగ్రెస్‌కు అంత సులువైన విషయం కాదన్నది ప్రాథమిక అంచనా.సిద్ధిపేట నియోజకవర్గం దశాబ్దాలుగా గులాబీ జెండాకు తిరుగులేని బలమైన కోటగా ఉంది. 1985లో తొలిసారిగా కేసీఆర్ ఇక్కడి నుంచి గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఈ నియోజకవర్గం కేసీఆర్ కుటుంబం చేతుల్లోనే ఉంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర స్థాయి రాజకీయాలకు పరిమితమైన తర్వాత, సిద్ధిపేట బాధ్యతలను స్వీకరించిన హరీష్ రావు నియోజకవర్గాన్ని కేవలం ఒక రాజకీయ స్థానంగా కాకుండా తన సొంత ఇల్లుగా మార్చుకున్నారు. వరుసగా ఆరుసార్లు రికార్డు స్థాయి భారీ మెజార్టీలతో విజయం సాధించడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీల ఉనికిని కూడా ప్రశ్నార్థకం చేసే స్థాయికి నియోజకవర్గంలో పట్టు సాధించారు. హరీష్ రావు రాజకీయ విజయంలో ప్రధాన బలం ఆయన పెంపొందించుకున్న వ్యక్తిగత అనుబంధం, నిరంతర అందుబాటు . సిద్ధిపేటలోని ప్రతి గ్రామంలోనూ, ప్రతి వార్డులోనూ హరీష్ రావుకు సొంత కేడర్ ఉంది. ప్రతీ శుభకార్యానికి లేదా అశుభకార్యానికి పలకరించే స్థాయి కార్యకర్తల నెట్‌వర్క్, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంతో ఏదో ఒక రూపంలో నేరుగా కనెక్టివిటీ ఉండటం ఆయనకు శ్రీరామరక్షగా మారింది. దానికి తోడు మంత్రిగా పనిచేసిన సమయంలో రంగనాయక సాగర్ జలాశయం, వైద్య కళాశాల, ఐటీ పార్కు, మోడల్ బస్టాండ్ వంటి ప్రాజెక్టులతో సిద్ధిపేటను అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దడం ఆయన బలాన్ని మరింత ద్విగుణీకృతం చేసింది. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా అత్యంత బలహీనమైన స్థితిలోనే ఉందనేది వాస్తవం. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి స్థానిక స్థాయిలో గులాబీ పార్టీ పట్టును తట్టుకోగల బలమైన, జనాకర్షణ కలిగిన నాయకత్వం కరువైంది. సిరిసిల్లలో చేరికలు లేదా అంతర్గత విభేదాలను ఆసరాగా చేసుకుని విమర్శలు గుప్పించే వెసులుబాటు కాంగ్రెస్‌కు ఉన్నప్పటికీ, సిద్ధిపేటలో హరీష్ రావు కేడర్‌ను లేదా ఓటు బ్యాంకును చీల్చడం కాంగ్రెస్‌కు పెద్ద సవాలు. దీంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఎంత భారీ స్థాయిలో నిర్వహించినప్పటికీ, అది స్థానిక రాజకీయ సమీకరణలను ఎంతవరకు ప్రభావితం చేస్తుందనేది ప్రశ్నార్థకమే సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం కేవలం ఎన్నికల విజయం కోసమే కాకుండా, బిఆర్ఎస్ ప్రధాన నాయకత్వంలో మానసిక అభద్రతాభావాన్ని పెంచడమే లక్ష్యంగా కనిపిస్తోంది. హరీష్ రావు అసెంబ్లీలో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్న తరుణంలో, ఆయన సొంత నియోజకవర్గంలోనే బహిరంగ సభ పెట్టి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతో పాటు రాజకీయంగా సవాల్ విసరడం ద్వారా రేవంత్ రెడ్డి డిఫెన్సివ్ రాజకీయాల కంటే ఎదురుదాడి రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్ కేడర్‌లో ధైర్యం నూరిపోసి, భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీకి ఊపిరి పోయడం కూడా ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. సిరిసిల్ల తరహాలో సిద్ధిపేటను ఒకే దెబ్బతో డిఫెన్స్‌లో పడేయడం రేవంత్ రెడ్డికి ఏమాత్రం సులభం కాదు. హరీష్ రావు నిర్మించుకున్న వ్యక్తిగత సంబంధాలు, అభివృద్ధి మార్కు , తిరుగులేని సంస్థాగత నిర్మాణం ముందు కాంగ్రెస్ కమ్యూనికేషన్ వ్యూహాలు ఎంతవరకు పారుతాయనేది వేచి చూడాలి. సభ ద్వారా కాంగ్రెస్ కొంత సంచలనం సృష్టించినప్పటికీ, సిద్ధిపేట 'కోట'ను బద్దలు కొట్టాలంటే కేవలం బహిరంగ సభలు మాత్రమే సరిపోవని, సుదీర్ఘమైన క్షేత్రస్థాయి వ్యూహం అవసరమని భావిస్తున్నారు.

# క్రికెట్ బ్రోచర్లను విడుదల చేసిన మంత్రులు



తెలంగాణలో డిగ్రీ కాలేజీ విద్యార్థుల్లో యువ క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు టోర్ని నిర్వహించడం అభినందనీయమని మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు తెలిపారు. సోమవారం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు క్రికెట్ బ్రోచర్లను విడుదల చేశారు.జనవరిలో జరిగే ఈ టోర్నమెంట్ లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు చేస్తున్న క్రిషిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యర్థులను ప్రోత్సహించేందుకు ఈ తరహా పోటీలు అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ కళాశాలల స్థాయిలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టీ 20 క్రికెట్ బాష్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ఆకునూరు గౌతమ్, వి. అజయ్, రామక్రిష్ణలు తెలిపారు. ఈ టోర్నీలో ఆడి సత్తా చాటుకోవాలనుకునేవారు వెంటనే తమ పేర్లు నమోదు చేసుకోవాలి. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. మ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయ కానుంది. నాకౌట్ పద్ధతిలోజిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి తెలంగాణ రాష్ట్రాలలో కొత్త జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు అజయ్ 8186936117 నెంబర్లలో సంప్రదించాలి

## కాకా వెంకటస్వామి 97వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



గోదావరిఖని: గోదావరిఖనిలోని జీఎం ఆఫీస్ ఏరియాలో ఉన్న క్రీస్తు శేషులు కాకా వెంకటస్వామి గవిగ్రహం వద్ద ఆయన 97వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , శ్రమశక్తి అవార్డు గ్రహీత పి మల్లికార్జున్ గుమ్మడి కుమారస్వామి , కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తఫా , మాజీ వైస్ చైర్మన్ గోపాల్ రావు , మాజీ మేయర్ మరియు దిటి బాలరాజు మరియు అనుమాస శ్రీనివాస్ జీన్స్ , ఫన్నీభాయ్ దుబాసి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.కాకా వెంకటస్వామి సేవలను స్మరించుకుంటూ, ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# సింగరేణి భవన్ ముట్టడించిన కల్వకుంట్ల కవిత
## హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళన




హైదరాబాద్ తెలంగాణ రక్షణ సేన సోమవారం నాడు సింగరేణి భవన్ ను ముట్టడించింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత్రి కవిత పాల్గొన్నారు. సీఎండీ వచ్చి చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు.

కవిత మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నాం. డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం తప్పించుకుంటోంది. డిపెండెంట్ ఉద్యోగాలు కార్మికుల హక్కు. అది మీరు వేసే బిచ్చం కాదని అన్నారు.

కచ్చితంగా నెలకు రెండు రోజులు మెడికల్ బోర్డు పెట్టాల్సిందే. సింగరేణి లాభాల్లో 35 శాతం బోనస్ ను కార్మికులకు ఇవ్వాల్సిందే. అలియాస్ పేర్లు ఉన్న కార్మికులను విజిలెన్స్ పేరుతో వేధించవద్దు. కార్మికులను వేధిస్తూ అక్రమంగా ఉద్యోగాలు తొలగించిన వాళ్లకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలి. సమస్యల పరిష్కారానికి సంబంధించి సీఎండీ వచ్చి మాతో చర్చలు జరపాలని అన్నారు.

# పంటలు ఎండిపోతున్న ప్రభుత్వానికి పట్టదా..
## కరెంటు కోతలకు నిరసనగా సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన

హత్నూర, అక్టోబర్05 చేతికొస్తున్న వరి పంటలు ఎండిపోతుంటే నిరంతరం కరెంటు కోతలు విధిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి రైతుల కష్టాలు పట్టవా అంటూ సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ సబ్ స్టేషన్ ఎదుట మంగాపూర్ గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పంట సాగు నుండి పంట చేతికొచ్చే దశ వరకు రైతులను అన్ని రకాలుగా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు యూరియా కోసం నానా ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం చేతికొచ్చిన పంటలను దక్కించుకుందామంటే కరెంటు కోతలు విధిస్తూ పంటలు ఎండిపోయే దుస్థితికి తీసుకువస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఇంతటి కష్టం రైతులకు రాలేదని ఇప్పుడే ఎందుకు ఇంత అధ్వాన పరిస్థితులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం కేవలం 6 గంటలు కూడా వ్యవసాయానికి సక్రమంగా ఇవ్వలేకపోతుందని ఆరోపించారు. రాత్రి సమయంలో కరెంటు కోతలు విధిస్తూ పగలు కరెంటు ఇస్తున్నాం అంటున్న విద్యుత్ అధికారులు పగలు సైతం సక్రమంగా ఇవ్వకపోగా ఇచ్చే కరెంటు సైతం లో వోల్టేజీ ఇస్తూ కోతలు విధిస్తుందన్నారు. దీంతో చేతికి వస్తున్న పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని లేని పక్షంలో ఎక్కడికక్కడ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ సచివాలయానికి నిలిచిపోయిన మంచినీటి సరఫరా

హైదరాబాద్ తెలంగాణ సచివాలయానికి మంచినీటి సరఫరా నలిచిపోయింది. రూ. 50 లక్షల వాటర్ బిల్లులు బకాయి ఉండటంతో కాంట్రాక్టర్లు మంచినీటి సరఫరా నిలిపివేసారు. అయా పేషిల అధికారులు సిబ్బందికి ఎవరి వాటర్ బాటిల్స్ వారే తెచ్చుకోవాలని సూచించారు. నీటిని సరఫరా చేసే నాలుగు ప్రైవేటు ఏజెన్సీలకు సుమారు రూ. 50 లక్షల బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. పాత బిల్లులు క్లియర్ చేస్తేనే వాటర్ క్యాన్లు సరఫరా చేస్తామని కాంట్రాక్టర్లు అంటున్నారు.



# పోలీసుల వేధింపులు వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

నిజామాబాద్‌పోలీసుల వేధింపులు తాళలేక పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకుని వృద్ధుడి ఆత్మహత్యాయత్నం చేసాడు. నిజామాబాద్ జిల్లా భీంగల్లో అర్ధరాత్రి వరకు టీ స్టాల్ నడుపుతున్నాడని సుధాకర్ అనే వ్యక్తికి ఎస్సై ఫైన్ వేసాడు. ఎస్ఐ తరచూ స్టేషన్కు పిలిచి వేధిస్తున్నాడని ఆవేదనతో సుధాకర్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని పోలీస్ స్టేషన్లోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన షాప్ చుట్టూ అనేక షాపులు ఉన్నా, తనకే మూడు సార్లు ఫైన్ వేసి వేధిస్తున్నారంటూ సుధాకర్ ఆవేదన చెందాడు. 90% కాలిన గాయాలతో ఉన్న సుధాకర్ను పోలీసులు నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# ఆపదలో ఉన్న కళాకారులను ఆదుకుంటాం.




కమాన్ పూర్ ఆపదలో ఉన్న కళాకారులను ఆదుకోవడమే తమ ప్రథమ కర్తవ్యం అని మానవ వికాస చేయూత రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ భాస్కర్ అన్నారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మానవ వికాస రాష్ట్ర అధ్యక్షుడు కళాకారులు తెలంగాణ ఉద్యమకారులు దాసరి రామస్వామికి 76,000 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు . దాసరి రామస్వామికి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకొని కమాన్ పూర్ కు రాగా రాష్ట్రంలోని పలువురు కళాకారులు కలిసి 76 వేల రూపాయలను చందాల రూపంలో జమ చేశారు. ఆ నగదును రామస్వామికి అందజేశారు. సందర్భంగా తుమ్మ భాస్కర్ మాట్లాడుతూ పోటీ కళాకారులను ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని ఎవరికి ఆపద వచ్చిన మనమందరం కలిసి ముందుండాలని అన్నారు. ఆపద సమయంలోనే వారికి పెద్ద చేయూత నివ్వాలని మనోధైర్యాన్ని నింపాలని అన్నారు. అలాగే దాసిరి రామస్వామికి ధైర్యాన్ని. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి స్వేచ్ఛగా మాసపత్రిక సబ్ ఎడిటర్ హనుమంతరావు, జూల మోహన్, పోనెగంటి రాయనరసిం, నక్క శంకర్, మురళీధర్ రావు, పోనగంటి నాగారం రవి, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న డెంగ్యూ

## (హెచ్.ప్రతాప్)

వర్షాకాలం ముగిసిందంటే దోమల బెడద తగ్గిపోతుందనుకోవడం భ్రమగానే మిగిలిపోతోంది. తెలంగాణలో ఈ ఏడాది నమోదవుతున్న డెంగీ కేసుల గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, వైద్యశాఖ ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ దోమల వ్యాప్తి నియంత్రణలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ఫలితంగా ప్రజారోగ్య వ్యవస్థపై మళ్లీ డెంగీ ముప్పు మేఘాలు కమ్ముకుంటున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 15 లక్షలకుపైగా ఇళ్లను పరిశీలించగా, మూడు వేలకుపైగా ప్రాంతాల్లో దోమల లార్వా గుర్తించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో డెంగీ ప్రభావం అధికంగా నమోదవుతోంది. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే ఈ ఏడాది 663 డెంగీ కేసులు నమోదయ్యాయి. మేడ్చల్–మల్కాజిగిరిలో 527, రంగారెడ్డి జిల్లాలో 447 కేసులు వెలుగుచూశాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,997 డెంగీ కేసులు నమోదు కావడం సమస్య చిన్నది కాదని స్పష్టంచేస్తోంది.

మరో ఆందోళనకర అంశం ఏమిటంటే, డెంగీతో పాటు చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులూ వ్యాపిస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటివరకు 44,869 డెంగీ పరీక్షలు నిర్వహించగా, హైదరాబాద్‌లోనే 50,580 పరీక్షలు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే జిల్లాల వారీగా నమోదవుతున్న కేసులు పెరుగుతుండటం దోమల నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

అయితే సమస్యను కేవలం ప్రభుత్వ వైఫల్యంగా చూస్తే సరిపోదు. డెంగీ వ్యాప్తికి ప్రధాన కారణం మన పరిసరాల పట్ల మనమే చూపుతున్న నిర్లక్ష్యం. ఇంటి చుట్టూ నిల్వ నీరు, ఉపయోగం లేని పాత్రలు, ఖాళీ డబ్బాలు, నిర్లక్ష్యంగా వదిలేసిన నీటి నిల్వలు దోమలకు అనువైన ఆవాసాలుగా మారుతున్నాయి. డెంగీ వైరస్‌ను వ్యాప్తి చేసే ఏడిస్ దోమ పరిశుభ్రంగా కనిపించే నిల్వ నీటిలోనే పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ప్రజల్లో ఆశించిన స్థాయిలో అవగాహన పెరగడం లేదు.

డెంగీపై పోరాటాన్ని కేవలం వైద్యశాఖ బాధ్యతగా చూడలేం. ఇది ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతమయ్యే ప్రజారోగ్య ఉద్యమం. ప్రతి కుటుంబం వారానికి కనీసం ఒక్కరోజు తమ ఇంటి పరిసరాలను పరిశీలించి నిల్వ నీటిని తొలగిస్తే దోమల వ్యాప్తిని గణనీయంగా తగ్గించవచ్చు. స్థానిక సంస్థలు ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలను వేగవంతం చేయాలి. పాఠశాలలు, కాలనీలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.

డెంగీని పూర్తిగా అరికట్టే ఔషధం కంటే, దాన్ని నిరోధించే జాగ్రత్తలే ప్రభావవంతమైన ఆయుధం. ప్రతి సంవత్సరం కేసులు పెరిగిన తర్వాత స్పందించడం కాకుండా, దోమల పెరుగుదలనే అడ్డుకునే సంస్కృతి పెంపొందించుకోవాలి. లేకపోతే దోమలపై నిందలు వేస్తూనే ఉంటాం. వాస్తవానికి సమస్య దోమల్లో కాదు, మన నిర్లక్ష్యంలో ఉందన్న చేదు నిజాన్ని అంగీకరించాల్సిందే.

# జి.వెంకటస్వామికి భారతరత్నా ప్రకటించాలి



హైద్రాబాద్ అక్టోబర్ 5:కేంద్ర మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు జి.వెంకటస్వామికి భారతరత్నా ప్రకటించాలని శివసేన ఉద్ధవ్ ఠాక్రే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.జి.వెంకటస్వామి 97 వ జయంతి ఘనంగా ట్యాంక్ బ్యాండ్ పై గలా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ

బడుగు బలహీన వర్గాలకు మరియు దళితులకు అన్ని వర్గాలకు పనిచేసిన గొప్ప నాయకుడు వెంకటస్వామి అని వారికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రవి కుమార్ వినోద్ సురేష్ మల్లేష్ మనోహర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా 8న మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు ప్రదానం




హైద్రాబాద్ అక్టోబర్ 5: తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని బొగ్గుల కుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ 157 వ జయంతి మరియు అంతర్జాతీయ అహింస దినోత్సవం ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థలు మరియు సమాజ సేవకులకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు 2026 ప్రదానం చేయనున్నట్లు

ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ వేడుక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త మరియు సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ టి అంజనీ దేవి, తోపాటు డాక్టర్. వి .దీపిక, మడిగల విజయభాస్కర్ రెడ్డి, గాజుల అంజయ్య, డాక్టర్ ఎం. సంగీతారెడ్డి, డాక్టర్ రవితేజ, డాక్టర్ ఎం. రాజ్ కుమార్, డాక్టర్ పి. అశ్విని రెడ్డి, ఎస్. మధుసూదన్, పి. సుందర్ ,తరుణ్ కుమార్ మెహతా, ఎడ్ల బాలరాజ్, కుంబర్తి రవీందర్, ఎం కిరణ్ పై, మిత్ర జాన్ బునియన్, మహమ్మద్ సాహెబ్ రూమి, కె.జోజి రెడ్డి, కె. ప్రపూర్ణ రెడ్డి ,జమీల్ రబ్బాని లకు మహాత్మా గాంధీ శాంతి పురస్కారం ఎంపికైనట్లు తెలిపారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్.

### - రూ.20 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం.

### - 08 చోరీ కేసులు ఛేదించిన పోలీసులు

### ఐదుగురు నిందితుల అరెస్ట్

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాతో పాటు నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇళ్లలో దొంగతనాలు, వైన్స్ షాపుల్లో మద్యం చోరీలు, వ్యవసాయ బావుల వద్ద సబ్‌మర్సిబుల్ మోటార్లు, కరెంట్ వైర్ల చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాకు చెందిన ఐదుగురు నిందితులను ఆత్మకూర్ (ఎస్) పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి సుమారు రూ.20లక్షల విలువైన నగదు, బంగారు?వెండి ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వ్యవసాయ పరికరాలు, మద్యం సీసాలు, వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలిపారు.గత ఆగస్టు 30వ తేదీ రాత్రి ఆత్మకూర్ (ఎస్) మండలం పాత సూర్యాపేట గ్రామానికి చెందిన బొక్క వెంకట్ రెడ్డి ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ ఘటనలో వ్యవసాయ మోటార్, కేబుల్ వైర్, సీసీ కెమెరా హార్డ్ డిస్క్, ఇన్వర్టర్, బ్యాటరీ, బంగారు ఆభరణాలు, నగదు తదితర వస్తువులు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆత్మకూర్ (ఎస్) పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు ఈరోజు తెల్లవారుజామున పాత సూర్యాపేట చీ రోడ్డు వద్ద, సూర్యాపేట?దంతాలపల్లి రహదారిపై ఆత్మకూర్ (ఎస్) ఎస్సై ఎం. ఐలయ్య తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. మూడు మోటార్ సైకిళ్లపై ఐదుగురు వ్యక్తులు ఒక వ్యవసాయ మోటార్‌ను తీసుకుని అనుమానాస్పదంగా వెళ్తుండటాన్ని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా పాత సూర్యాపేటకు చెందిన సురికంటి నరేష్ ఏ నరేష్ రెడ్డి, మేరెడ్డి మహిపాల్ రెడ్డి ఏ ప్రీతం రెడ్డి, పన్నాల గిరిధర్ రెడ్డి, శివరాత్రి అరవింద్ ఏ అరుణ్, కాసాల ఉదయ్ కిరణ్ రెడ్డి ఏ కిరణ్ రెడ్డిగా గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితులు గత సంవత్సరం కాలంగా గ్రూపుగా ఏర్పడి సూర్యాపేట జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అలాగే నల్లగొండ జిల్లా నకిరేకల్ పరిధిలో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థను చూసి కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతోంది

**కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు, ఎన్నికల సంఘం మంచివి..**
**ఓడిపోతే మాత్రం నిందలా?**
**తెలంగాణలో చొరబాటుదారుల ఓట్లను తొలగిస్తుంటే ఓటమి భయంతో 'ఇండి' కూటమి విష ప్రచారం చేస్తోంది.**
**రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక పాలనకు ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే.**
**హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరుగుతుంటే నిందితులకు 'మతిస్థిమితం లేదు' అంటూ తప్పించే కుట్రలు పరిపాటిగా మారాయి.**
**అక్టోబర్ 7న తెలంగాణలోని జిల్లా కేంద్రాల్లో 'సేవా జ్యోతి యాత్ర', 'వికసిత్ భారత్ సంకల్ప సభ'లను విజయవంతం చేయాలి.**
**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

" పరిపాలించిన కాలంలో విదేశాల నుంచి అక్రమ చొరబాటుదారులు మన దేశంలోకి వచ్చి, అడ్డదారుల్లో రేషన్ కార్డులు సంపాదించి, ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకున్నారని రాంచందర్ రావు తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశ పౌరుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభిస్తుందని, కానీ బంగ్లాదేశ్, బర్మా వంటి వివిధ దేశాల నుంచి అక్రమంగా వచ్చిన విదేశీయులకు ఆ హక్కు ఉండదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ాౌ×= ప్రక్రియలో కోట్లాది మంది అక్రమ చొరబాటుదారుల పేర్లు వెలుగుచూస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలోనే సుమారు 30 వేల మంది రోహింగ్యాలు, అక్రమ ఓటర్లు ఉన్నట్లు తేలిందన్నారు. చొరబాటుదారుల పేర్లను జాబితా నుంచి తొలగిస్తుంటే ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, 'ఇండి' కూటమి నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని సంపూర్ణంగా గౌరవించే పార్టీ





అని, ఏ మతానికి చెందిన వారైనా సరే 18 ఏళ్లు పైబడిన భారత పౌరులకు ఖచ్చితంగా ఓటు హక్కు ఉండి తీరాలని బిజెపి స్పష్టం చేస్తోందన్నారు. బతుకుదెరువు లేదా ఇతర కారణాల వల్ల వేరే ప్రాంతాలకు మారిన వారి పేర్లను పరిశీలించి సరిచేసే ప్రక్రియ ఎప్పటినుంచో సాగుతోందని, దీనిపై కూడా కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు.

# తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

### ఓటు హక్కును కాపాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉంది

### ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి

వనపర్తి. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంది.నైతిక బాధ్యత వహిస్తూ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి. తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.దేశ ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును పరిరక్షించడంలో ఎన్నికల కమిషన్ పూర్తి బాధ్యతతో వ్యవహరించాలీ.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్.ఎన్నికల కమిషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా రాజ్యాంగానికి, దేశ ప్రజలకు మాత్రమే జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు అనేది సామాన్య పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన హక్కు అని, ఆ హక్కును కాపాడటం ఎన్నికల కమిషన్ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఎన్నికల కమిషనర్ల నియామక విధానం, ఎన్నికల ప్రక్రియపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకోవాలని మేఘారెడ్డి కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను మరింత బలోపేతం చేసే విధంగా ఉండాలన్నారు.ఓటర్ల జాబితాలో ఒక్క అర్హుడి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. ఓటు హక్కు కోల్పోయిన ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని మేఘారెడ్డి స్పష్టం చేశారు.ాఐఖీ పేరుతో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కూడా వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పరిశీలించి వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత ఉండాలని, పేరు తొలగింపునకు గురైన ప్రతి ఒక్కరికి కారణం తెలియజేయడంతో పాటు తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసుకునే అవకాశం కల్పించాలని మేఘారెడ్డి అన్నారు. పేదలు, సామాన్యులు, వలస కార్మికులు, వృద్ధులు తదితర వర్గాల ప్రజలకు ఓటు హక్కు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహారశైలిపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని ఆయన వెంటనే రాజీనామా చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం, విశ్వసనీయత అత్యంత ముఖ్యమని ప్రజల ఓటుతో ఏర్పడే ప్రభుత్వాల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు.అర్హులైన ఓటర్ల పేర్లను పునరుద్ధరించడం, ాఐఖీ ప్రక్రియను రద్దు చేయడం, ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడటం వంటి అంశాలపై ఇండియా కూటమి ప్రజల తరపున తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఎమ్మెల్యే ప్రకటించారు "ఓటు హక్కు ప్రజల హక్కు. దాన్ని కాపాడటం మనందరి బాధ్యత. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడుతాం" అని మేఘారెడ్డి స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు సిపిఐ పట్టణ సెక్రెటరీ రమేష్, సిపిఎం జిల్లా సెక్రెటరీ పుట్ట ఆంజనేయులు, జబ్బార్, డి కురుమయ్య, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రహీం, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, బాబు గౌడు, గణేష్, మండ్ల రాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కోళ్ల వెంకటేష్, బి. కృష్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పురాతన తాండవ మల్లేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

కొత్తపల్లె: కొత్తపల్లె మండల కేంద్రంలోని శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం మధ్యాహ్నం 1 గంటకు ఆలయ స్థపతి సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి కాయకర్పూరం సమర్పించి మంగళహారతులు స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన స్థపతి సుబ్రహ్మణ్యం, ఆలయ పునర్నిర్మాణానికి అవసరమైన చుట్టుకొలతలు, కొలతలు, పరిమాణాలను సేకరించి ప్లానింగ్, మ్యాపింగ్‌ను రూపొందించారు. ఆలయం ఎంతో పురాతనమైనది కావడంతో దాని ప్రాచీనతకు ఎలాంటి భంగం కలగకుండా పునర్నిర్మాణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామ పెద్దలతో చర్చించారు.ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పరిశీలన కార్యక్రమానికి గ్రామ మహిళలు, ప్రజలు, యువత, ఆలయ భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

# ఎల్‌నినో నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలి

## రబీ 2026-27 కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ & వ్యవసాయ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, అక్టోబర్ 5: రబీ (యాసంగి) 2026–27 కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా, తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలతో పాటు అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయల పంటల సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించి, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.






ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా యాసంగి సీజన్‌కు సంబంధించిన సమీక్షా సమావేశాలు నిర్వహించలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. క్షేత్రస్థాయి నుంచి సేకరించిన అంశాలను క్రోడీకరించి, రబీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నారు. క్షేత్రస్థాయి అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు తక్కువ నీటితో పండే పంటల ఎంపిక, అనువైన విత్తన రకాలు, పంట యాజమాన్య పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

అదేవిధంగా, వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. యాసంగి సీజన్‌కు సరిపడా ఎరువుల సరఫరా, ప్రస్తుత నిల్వల స్థితిగతులపై సమీక్షించి, రాబోయే సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్., ఉద్యానవన శాఖ సంచాలకులు డా. యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అంతర్జాతీయ అర్ధ–శుష్క ఉష్ణమండల పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్), కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ (క్రిడా), భారత వాతావరణ శాఖ (IMD), భారతీయ వరి పరిశోధనా సంస్థ (IIRR), భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (IIMR), భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ (IIOR), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయాల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మర్పల్లి మండల ఉమ్మడి హైదరాబాద్ మహబూబ్నగర్ రంగారెడ్డి ఎమ్మెల్సీఎన్నికల కార్యశాల

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 5(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్పల్లి మండలం కేంద్రంలో పట్టు బద్రుల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కన్వీనర్ జంగం జైపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర నాయకులు శివరాజు విచ్చేసి వారు మాట్లాడుతూ ఓటు ఎన్రోల్మెంట్ విషయంపై పట బద్రులను జాగృతం చేయాలి కోర్ట్ ఎన్రోల్మెంట్ చేయించే ప్రక్రియలో కార్యకర్త నాయకులు ముందుండి చేయాలి అనే కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేశారు స్థానిక ప్రభుత్వంపై నిరుద్యోగులు ఆశలను నీరుగాల్సిన ఈ ప్రభుత్వాన్ని ఎండగట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని పట్టా బద్రులను బిజెపికి ఓటు వేసేలా కార్యచరణ రచించాలని వారు సూచించారు




ఈ కార్యక్రమంలోకో కన్వీనర్ గణేష్, సంగమేష్, మధు సీనియర్ నాయకులు బలరాం గౌడ్, నాగన్న, లక్ష్మన్, గణేష్, మైపాల్ రెడ్డి,శుభాష్, రమేష్, భద్రన్న, మధు, మురళీందర్ రెడ్డి, రాజేష్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు

# మేడిపల్లి క్యారెట్ లేన్ జ్యూవెలరీ షోరూమ్ లో చోరీ రాజస్థాన్ ముఠాల పనేనా

## సీసీ ఫుటేజ్ ఆధారంగా అంచనావేస్తున్న పోలీసు అధికారులు

మేడ్చల్ మేడిపల్లి క్యారెట్ లేన్ జ్యూవలరీ షాప్ లో జరిగిన చోరీలో ఏడుగురు దొంగలు పాల్గొన్నట్లు దృశ్యాల ఆధారంగా పోలీసులు నిర్ధారించారు. ఒక్కడే లోపలికి వెళ్ళి సొత్తు బ్యాగులో బయటకు తీసుకువచ్చినట్లు గుర్తించారు. డీసీపీ సురేష్ మాట్లాడుతూ ఈ దొంగతనంలో మొత్తం ఏడుగురు వ్యక్తులు పాల్గొన్నారు. షోరూమ్లోకి ఒకరు మాత్రమే ప్రవేశించగా, మిగిలిన వారు బయట వేచి ఉన్నారు. సుమారు ?2 కోట్ల విలువైన ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ దొంగతనం మొత్తం ఐదు నిమిషాల్లోనే జరిగింది. ఐదు నిమిషాల తర్వాత తలుపు మళ్లీ తెరిస్తే అలారం మోగుతుందనే విషయం తెలిసి దొంగలు జాగ్రత్తగా వ్యవహరించారు. రాజస్థాన్కు చెందిన ముఠా ప్రమేయం ఉండవచ్చని అనుమానం ఉందని అన్నారు.

# టి వై జె ఎఫ్ నూతనగా ఎన్నికైన సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య.



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రావు తనువుల ఆదేశాల మేరకు టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, సూచన మేరకు టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య, చేతుల మీదుగా హెల్త్ కార్డు, అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వడం జరిగింది, టి వై జె ఎఫ్ అందోల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నాగరత్నంను నియమించడం జరిగింది, అందోల్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గా పి, ప్రభును,నియమించడం జరిగింది. సందర్భంగా నాగరత్నం , ప్రభు మాట్లాడుతూ మాపైన నమ్మకం ఉంచి మాకు పదవి కట్టబెట్టినందుకు టి వై జె ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రావు తనుగుల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, షేక్ మహబూబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల భాగయ్య కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు....

# అడవి జంతువులను వేటాడి కొమ్ములు, మాంసం విక్రయం.. నిందితుడి అరెస్ట్

**జింకలను వేటాడి మాంసం, కొమ్ములతో పాటు ఇతర భాగాలను విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్ల డివేటకు ఉపయోగించిన మోటార్ సైకిల్, సెల్‌ఫోన్ స్వాధీనం**

**గత సంవత్సరం ఆగస్టు 5వ తారీఖున కేసు నమోదు, అప్పటినుండి పరారీలో ఉన్న నిందితుడు, ప్రస్తుతం అరెస్ట్.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

అక్రమంగా అడవి జంతువులను వేటాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ పట్టణంలోని పంజేశా ప్రాంతానికి చెందిన షోయబ్ అఫ్జల్ (34) ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. తన సంపాదన జల్సాలకు సరిపోవడం లేదని, సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమంగా వన్యప్రాణులను వేటాడినట్లు పోలీసుల విచారణలో తెలిపారు. గత సంవత్సరం ఆగస్టు 5వ తారీఖున విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడు ఇంట్లో తనిఖీలు నిర్వహించగా, నిందితుడి ఇంట్లో ఉన్న డబుల్ బ్యారల్ తుపాకీ, కత్తులు, ఉలి కనిపించగా, అవి తన తాతలు గతంలో వేటకు ఉపయోగించినవని తెలిపాడు. అనంతరం తుపాకీతో వేటాడి అడవి జంతువుల మాంసం, కొమ్ములు మరియు ఇతర భాగాలను విక్రయించి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. నిందితుడు మహారాష్ట్రలోని ఘాటంజి అటవీ ప్రాంతానికి వెళ్లి జింకలను వేటాడినట్లు, వేటాడిన జింకలను అక్కడే కత్తులతో కోసి, మాంసాన్ని విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. జింకల కొమ్ములను హైదరాబాద్‌లో విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని భావించి, వాటిని ఇంట్లో దాచిపెట్టినట్లు తెలిపాడు. నిందితుడి ఇంట్లో జింకల కపాలాలతో కూడిన కొమ్ములు 6, ఒక జత జింక కొమ్ములు దాచినట్లు విచారణలో వెల్లడైంది. వేటకు వెళ్లే సమయంలో తనతో పాటు హైదరాబాద్‌కు చెందిన కొందరు వ్యక్తులు కూడా వచ్చేవారని, అందరూ కలిసి వేటాడేవారని నిందితుడు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంతకుముందు పోలీసులు నిందితుడి ఇంట్లో సోదాలు నిర్వహించిన సమయంలో డబుల్ బ్యారల్ తుపాకీ, కత్తులు, జింక కొమ్ములు, జింక తలలతో కూడిన కపాలాలు, టార్చ్‌లైట్, నలుపు రంగు జాకెట్, మఫ్లర్, షూస్, బ్యాగ్ మరియు మూడు పెన్‌డ్రైవ్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు తన కోసం గాలిస్తున్న విషయం తెలుసుకున్న నిందితుడు హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్రలోని ఔరంగాబాద్, ఆర్వి, పూణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులకు చిక్కకుండా ఉన్నట్లు విచారణలో వెల్లడించాడు. అనంతరం ఆదిలాబాద్‌కు వచ్చి ఇంటి వద్ద ఉన్న సమయంలో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# బ్యాంక్ అధికారులమంటూ సైబర్ మోసాలు.. నిందితుడి అరెస్ట్

**క్రెడిట్ కార్డు వివరాలు, ఓటీపీలు ఆదిలాబాద్ బాధితుని వద్ద రూ.73,279 మోసం**

**మహారాష్ట్ర గోవా తెలంగాణ రాష్ట్రాలలో దాదాపు 150 ఫిర్యాదులు నమోదు.**

**మూడు రాష్ట్రాల బాధితుల వద్ద 95 లక్షల వరకు మోసం**

**మహారాష్ట్రలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఆదిలాబాద్ 1 టౌన్ పోలీసులు**

**నిందితుడి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ నిందితుడి వివరాలుచైతన్య ప్రమోద్ కుటె (25), తా/నీ ప్రమోద్ కుటె, డబ్కి రోడ్డు, గురుకృప ప్రొవిజన్ సమీపంలో, మెహరేనగర్, ఖురడ్ పోస్ట్, అకోలా గ్రామీణ, అకోలా జిల్లా, మహారాష్ట్ర. (ప్రస్తుతం పింప్రి–చింద్వాడ్, పూణే, మహారాష్ట్ర.)బ్యాంక్ అధికారులమంటూ ప్రజలకు ఫోన్ చేసి, వారి క్రెడిట్ కార్డులు, బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలు మరియు ఓటీపీలు సేకరించి డబ్బులు కాజేస్తున్న సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించారు..ఆదిలాబాద్ బ్రాహ్మణవాడకు చెందిన బాధితుడు ప్రఫుల్ పాటిల్కు 2026 జూలై నెలలో బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి, అతని క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేస్తామని నమ్మించి సైబర్ మోసానికి పాల్పడి రూ. 73,279/– కాజేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో అతీతిఎవ ఔనీ.633/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఔఅఖీఖ పోర్టల్ ద్వారా లభించిన సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించారు. పై అధికారుల ఆదేశాల మేరకు ఆదిలాబాద్ 1 టౌన్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం మహారాష్ట్రకు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకుని ఆదిలాబాద్‌కు తీసుకువచ్చింది. పోలీసుల విచారణలో నిందితుడు తాను గతంలో ఛలీతిబ బ్యాంక్‌లో పనిచేసిన సమయంలో కస్టమర్లతో మాట్లాడిన అనుభవాన్ని ఉపయోగించుకుని, బ్యాంక్ కస్టమర్లకు సంబంధించిన మొబైల్ నంబర్లను సేకరించినట్లు తెలిపాడు. అనంతరం వివిధ సిమ్ కార్డులు, మొబైల్ ఫోన్లు ఉపయోగిస్తూ బ్యాంక్ అధికారులమంటూ కస్టమర్లకు ఫోన్ చేసి, వారి క్రెడిట్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు మరియు ఓటీపీలను తెలుసుకుని డబ్బులను వివిధ ఙఖఎ, ంఎజీలీనీని ఖాతాలకు బదిలీ చేసుకున్నట్లు తెలిపాడు. నిందితడు తెలంగాణ, మహారాష్ట్ర మరియు గోవా రాష్ట్రాలలో దాదాపు 150 మంది బాధితుల వద్ద రూ 95,33,651/– నగదు నష్టపోయినట్లు జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు ఫిర్యాదులను నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా 23.07.2026న బాధితుడికి ఊఆఈఅ బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పి, క్రెడిట్ కార్డు యాక్టివేషన్ పేరుతో నమ్మించి, ఓటీపీలను తెలుసుకుని ఐదు లావాదేవీల ద్వారా మొత్తం రూ. 73,279/– బదిలీ చేసుకున్నట్లు విచారణలో తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు మోసాలకు ఉపయోగించినట్లు తెలిపిన మొబైల్ ఫోన్‌ను ధ్వంసం చేసినట్లు కూడా విచారణలో వెల్లడించాడు. అలాగే వివిధ మొబైల్ నంబర్లతో సిమ్ కార్డులు మార్చుతూ, మొబైల్ ఫోన్లు మార్చుతూ సైబర్ మోసాలకు పాల్పడినట్లు తెలిపాడు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి గడువులోగా పరిష్కరించాలి.

## ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం తగదు.

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 05** ములుగుసోమవారం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్, సంపత్ రావులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు.

ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు దరఖాస్తులను అందజేసి, పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో మూడు దశల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆయా స్థాయిల్లో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కార్యాలయ ప్రజావాణి, ప్రజా దర్బార్, గిరిజన దర్బార్‌తో పాటు మండల, డివిజన్, జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ వివరాలను ఉన్నతాధికారులకు, ఫిర్యాదుదారులకు సకాలంలో తెలియజేయాలని సూచించారు.

ఫిర్యాదులో పేర్కొన్న సమస్య ఏమిటి, అది ఎందుకు ఉత్పన్నమైంది, పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలేమిటి అనే అంశాలను స్పష్టంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం సాధ్యమా, సాధ్యం కాకపోతే అందుకు గల కారణాలేమిటి అనే వివరాలను కూడా ఫిర్యాదుదారులకు తెలియజేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంపై ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతతో స్పందించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార స్థితిని సంబంధిత అధికారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పరిష్కారం కావాల్సిన అంశాలపై సమీక్షించి, సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.

నూతన సమీకృత కలెక్టరేట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయాలను వెంటనే ప్రారంభించి, పరిపాలనా కార్యకలాపాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలన్నీ తమ కార్యాలయాలను నూతన సమీకృత కలెక్టరేట్‌కు తరలించి, ప్రజలకు సేవలు అందించాలని స్పష్టం చేశారు.

కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 1, పింఛన్లకు సంబంధించి 2, ఉద్యోగాలకు సంబంధించి 9, ఇతర శాఖలకు సంబంధించి 4 చొప్పున మొత్తం 24 దరఖాస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి.

## రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలి.

## సేవాభావంతో ప్రజలకు చేరువ కావాలి.

## జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 05** కలెక్టరేట్సేవాభావంతో ప్రజలకు చేరువై, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించాలని అన్నారు.

భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఆయన కార్యాలయ గదిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై వారితో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకంగా నిర్వహించాలని సూచించారు. సహాయం అవసరమైన వారిని గుర్తించి, వారికి సకాలంలో సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, స్వచ్ఛంద సేవకులను భాగస్వాములను చేసి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో అందేలా సంబంధిత వైద్య సంస్థలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.

విపత్తులు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ సహాయక కార్యక్రమాల్లో నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర పాలకమండలి సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరన్నగుట్ట స్థలంలో ఆక్రమణలపై అధికారుల పరిశీలన

రాజేంద్రనగర్ చింతల్‌మెట్ ప్రాంతంలోని వీరన్నగుట్టకు సంబంధించిన స్థలంలో కొందరు ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమణకు పాల్పడుతున్నారంటూ స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన ఎండోమెంట్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భారీ పోలీసు బందోబస్తు మధ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.వీరన్నగుట్ట స్థలం వందల సంవత్సరాలుగా ఉన్న చారిత్రక ప్రదేశమని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అధికారులను ఆదేశించారు.వీరన్నగుట్టకు సంబంధించిన స్థలాన్ని పరిరక్షించడంతో పాటు ఆక్రమణలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఐటీ సోదాల వార్తలను ఖండించిన రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఇటీవల జరిగిన ఆదాయపు పన్ను శాఖ సోదాలకు సంబంధించి తనపై వస్తున్న వార్తలను ఖండించారు. వాస్తవాలను తెలుసుకోకుండా కొందరు ఆన్‌లైన్ రిపోర్టర్లు, కొన్ని ప్రధాన మీడియా సంస్థలు వార్తలను సంచలనంగా ప్రచారం చేస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

"వాస్తవాలను నిర్ధారించుకోకుండా వార్తలను సంచలనంగా ప్రచారం చేసే ధోరణి పెరుగుతోంది. ఈ విషయం గురించి ఒకసారి స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. ఆదాయపు పన్ను శాఖ చేసిన సోదాలు నాకు సంబంధించినవి కావు.

నేను ఆర్మీ కుటుంబం నుంచి వచ్చాను. సినీ పరిశ్రమలో నాకు ఎలాంటి గాడ్‌ఫాదర్ లేరు. నా కష్టంతోనే ఈ స్థాయికి వచ్చాను. 20 ఏళ్ల వయసు నుంచే బాధ్యత కలిగిన పౌరురాలిగా నా పన్నులను సక్రమంగా చెల్లిస్తున్నాను.

నా వ్యక్తిగత హోదాలో గానీ, ఏదైనా నిర్మాణ సంస్థ తరఫున గానీ ఎలాంటి అక్రమ విదేశీ నగదు బదిలీలతో నాకు సంబంధం లేదు. దేశంలో లేదా విదేశాల్లో ఎవరి పేరుతోనూ బినామీ ఆస్తులు నాకు లేవు. అలాగే ఎవరూ నాకు ఎప్పుడూ విలువైన ఆస్తులను బహుమతిగా ఇవ్వలేదు. అలాంటి ఖరీదైన బహుమతులను స్వీకరించకూడదనేది నా సూత్రం.నా గురించి తప్పుడు, హానికరమైన, ఊహాజనిత వార్తలు ప్రచురించిన వారు వాటిని వెనక్కి తీసుకుని వాస్తవాలను స్పష్టం చేయాలని కోరుతున్నాను.

మీడియా సంస్థలకు వాణిజ్యపరమైన ఒత్తిళ్లు ఉంటాయని నేను అర్థం చేసుకోగలను. అయితే ఆ ఒత్తిళ్లు వాస్తవాలపై ప్రభావం చూపకూడదు. ముఖ్యంగా ఒక వ్యక్తి ప్రతిష్ఠ, వృత్తి జీవితానికి నష్టం కలిగించేలా ఉండకూడదు" అని రకుల్ పేర్కొన్నారు.

తాను చట్టపరమైన, ఆర్థిక బాధ్యతలను ఎప్పటికప్పుడు పాటిస్తూ బాధ్యతాయుతమైన పన్ను చెల్లింపుదారుగా ఉన్నానని రకుల్ ప్రీత్ సింగ్ స్పష్టం చేశారు. ఇటీవలి ఐటీ సోదాలకు సంబంధించి తనపై వచ్చిన వార్తల్లో వాస్తవాలు లేవని చెబుతూ తన వైఖరిని స్పష్టం చేశా

# మేజర్ గ్రామపంచాయతీలో కుక్కల లొల్లి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 05 ఏటూరు నాగారం** ఏటూరు నాగారం మండల కేంద్రంలో కుక్కల వలన చాలామంది బాటసారులు గ్రామస్తులు కుక్క కాటుకు లోన్ అవుతున్నారు ప్రతిరోజు ఐదుగురు చొప్పున కుక్క కాటు బాధితులు ఆసుపత్రుల వెంట తిరుగుతున్న పరిస్థితి ఏటూరు నాగారం మండల కేంద్రంలో కనబడుతుంది చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా ఇష్టానుసారంగా రోడ్లపై నడుస్తున్న ప్రయాణికులపై బాటసారులపై వాహనదారులపై ఎగబడి కరుస్తున్న పరిస్థితి కనబడుతుంది తెలంగాణ ప్రభుత్వం కుక్కలను చంపితే కేస్ అనే చిన్న విషయంతో ఇప్పుడు ప్రజల ప్రాణాలపైకి వచ్చిన పరిస్థితి వచ్చింది ఇప్పటికి ములుగు జిల్లాలో చాలామంది బాటసారులు వాహనదారులు చిన్న పెద్ద కుక్క కాటుకు లోనై చాలా మంది గాయాల పడిన వ్యక్తులు ఉన్నారు కొంతమంది మృతి చెందినట్లు సమాచారం ఉంది ఇప్పటికైనా ప్రభుత్వాలు కుక్కలపై చర్యలు తీసుకొని గ్రామాలలో కుక్కల బెడద లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

ముఖ్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ప్రతి గల్లీలో కుక్కలు పెద్ద ఎత్తున రోడ్లపైకి చేరి ప్రజలను కరుస్తున్నాయి పలుమార్లు గ్రామస్తులు గ్రామపంచాయతీకి దరఖాస్తులు ఇచ్చిన పట్టించకపోవడంతో కుక్కలు రోడ్లపై విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పరుస్తున్నాయి ఇప్పటికైనా గ్రామపంచాయతీ సర్పంచ్ దీనిపై చర్యలు తీసుకొని గ్రామస్తుల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

# ముమ్మరంగా సాగుతున్న ఐటీడీఏ కొత్త బిల్డింగ్ పనులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 05** ఏటూరు నాగారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఐ టి డి ఏ కొత్త బిల్డింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పాత ఐటిడిఏ బిల్డింగ్ శిధిల వ్యవస్థకు చేరడంతో కొత్త నిర్మాణాన్ని ఐటిడిఏ గార్డెన్ వద్ద 10 ఎకరాలలో నిర్మాణ పనులు సాగుతున్నాయి అన్ని విధాలుగా ఐటీడీఏ నిర్మాణానికి అంకురార్పణ ఏర్పాటు చేస్తూ మీటింగ్ కాల్స్ గార్డెన్స్ పబ్లిక్ మీటింగ్ కాల్స్ ఏర్పాటు కొత్త టెక్నాలజీ తో నిర్మాణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరూ పట్టభద్రుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి..రవి సింగ్



**కూకట్పల్లి (ప్రజాబలం )అక్టోబర్ 05** : కూకట్ పల్లి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు.అందుకే అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు..

# సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి




**జహీరాబాద్, అక్టోబర్ 5 ప్రజాబలం ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ సూచించారు. సోమవారం జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పలు గ్రామాల సర్పంచులు వివిధ సమస్యలపై ప్రశ్నించగా పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు.సమావేశంలో ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ దశరథ్, వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



**జహీరాబాద్, అక్టోబర్ 5 (ప్రజాబలం ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని భవిత పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది ఇస్మాలప్ప ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంతో పాటు మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ వెంకటస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాలప్ప మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడమే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం భవిత పాఠశాల విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయి హిల్స్‌లో ఘనంగా సర్వసభ్య సమావేశం

## గణేశ్ నవరాత్రి ఉత్సవాల విజయంపై సమీక్ష..

## ప్లాస్టిక్ రహిత కాలనీకి శ్రీకారం

మేడిపల్లి:లి సాయి హిల్స్ కాలనీ, మేడిపల్లిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా విజయవంతం కావడంతో లిసాయి హిల్స్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ వాసుల సర్వసభ్య సమావేశంలి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు.



సాయి హిల్స్ కాలనీ అధ్యక్షులు మూలే మధుసూదన్, ప్రధాన కార్యదర్శి లిలిపప్పుల మోహన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లిలిపంతం భానుశేఖర్ గౌడ్, కోశాధికారి లిలిపిల్లి హరినాథ్ గౌడ్లి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సమావేశంలో గణేశ్ ఉత్సవాల లిఆదాయ--వ్యయ లెక్కలను సమీక్షించడంతో పాటు, వచ్చే ఏడాది ఉత్సవాల నిర్వహణపై ప్రణాళికలు, కొత్త కార్యక్రమాలపై చర్చించారు.లి ఉత్సవాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ అందించిన సహకారానికి కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

ఇకపై లిసాయి హిల్స్‌ను ప్లాస్టిక్ రహిత కాలనీగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టాలనిలి నిర్ణయించారు. అందులో భాగంగా కాలనీ కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు లి'స్టీల్ బ్యాంక్'లి ఏర్పాటు చేసే వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.

అలాగే కాలనీ చిన్నారులు, యువత, పెద్దలలో లిఆరోగ్యం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు 'శాఖ' కార్యక్రమాన్నిలి ప్రారంభించారు. ప్రతిరోజూ ఉదయం నిర్వహించే ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ పిలుపునిచ్చింది.

లిగణేశ్ ఉత్సవాల స్ఫూర్తిని సామాజిక సేవ, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దిశగా కొనసాగించాలనే సంకల్పంతో సాయి హిల్స్ కాలనీ ముందుకు సాగుతోంది.

# హెచ్ఐవీపై అవగాహనతోనే నివారణ సాధ్యం

## - కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో రెడ్ రిబ్బన్ క్లబ్ అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 5, 2026: హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంచడంతో పాటు వ్యాధి నివారణ, ముందస్తు పరీక్షలు, సామాజిక బాధ్యతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, రెడ్ రిబ్బన్ క్లబ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రి సికింద్రాబాద్ 15వ అంతస్తులోని ఆడిటోరియంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీజీఎస్ఏసీఎస్) సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.






ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఎస్ఏసీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కె. విద్యాసాగర్ మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తెలంగాణతో పాటు దేశంలో హెచ్ఐవీ పరిస్థితి, గణాంకాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తుగా వ్యాధిని గుర్తించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష, అపోహలను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో నర్సింగ్ విద్యార్థులు పీర్ ఎడ్యుకేటర్లుగా కీలక పాత్ర పోషించాలని సూచించారు.

కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న కిమ్స్ హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకడమిక్స్) డా. ఎస్. మణిమాలారావు మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సేవలందించేటప్పుడు నర్సింగ్ విద్యార్థులు మానవతా దృక్పథం, వృత్తి నైపుణ్యం, నైతిక విలువలను పాటించాలని సూచించారు. ఆరోగ్య అవగాహన, వ్యాధి నివారణ, కౌన్సెలింగ్, రోగుల హక్కుల పరిరక్షణలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.

ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పోస్టర్ ప్రదర్శనలు, స్కిట్, క్విజ్ పోటీల ద్వారా హెచ్ఐవీ నివారణ, అవగాహన, సామాజిక బాధ్యతకు సంబంధించిన ముఖ్య సందేశాలను ప్రజలకు చేరేలా వివరించారు.

కార్యక్రమంలో కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, టీజీఎస్ఏసీఎస్ ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణలో అవగాహన, అపోహల తొలగింపు, వివక్షకు తావులేని మానవతా దృక్పథం ఎంతో అవసరమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. భవిష్యత్ నర్సులు ఆరోగ్య అవగాహన రాయబారులుగా సమాజంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ నియామకం




**కూకట్పల్లి (ప్రజబలం )అక్టోబర్ 05:**కూకట్‌పల్లి మేడ్చల్,మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన నూతన పోస్టులు విడుదలైన సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్‌గా మట్టే ప్రసన్న కుమార్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్‌లో నియామక పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ నూతనంగా నియమితులైన మట్టే ప్రసన్న కుమార్కి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల హక్కులు సంక్షేమం కోసం కృషి చేస్తూ పార్టీకి మరింత సేవలందించాలని బండి రమేష్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# బనవాసి ఫారం లో ప్రభుత్వ కాలేజీ, స్కూల్ కాలేజీ ఏర్పాటు చేయాలి

## గ్రామీణ విద్యార్థులు ఇబ్బందులు గ్రహించాలి

## గ్రామాలకు బస్సులు లేక మధ్య లో చదువుకు దూరం జి నల్లారెడ్డి యాదవ్

## రాష్ట్ర సహాయ కార్యదర్శి రాయలసీమ విద్యార్థి పోరాట సమితి ఆర్విపిఎస్

ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం లోని ప్రభుత్వ భూములు పుష్కలంగా ఉన్నాయని ఇక్కడ గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ తో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి (ఆర్విపిఎస్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి పరమాన్దొడ్డి జి నల్లా రెడ్డి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం లోని ప్రభుత్వ భూమి లో దాదాపు 10 గ్రామాలకు చెందిన విద్యార్థుల కు తీసుకెల్లి విద్యార్థులు ఇబ్బందులను చూపించారు. ఈ సందర్భంగా జి నల్లా రెడ్డి యాదవ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారం లో ప్రభుత్వ కాలేజీ, స్కూల్, హాస్టల్ వసతి ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంది. ఇక్కడ దాదాపు 2500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దాదాపు 15 గ్రామాల విద్యార్థులు చదువుకోవడానికి ఎమ్మిగనూరు కు వెళ్లాలంటే కనీసం 10 నుండి 15 కిలోమీటర్ల దూరంలో పడుతుంది. దీనికి తోడు అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు మధ్య లో చదువుకు స్వస్తి చెబుతున్నారు. బనవాసి ,ఫారం ,పరమాన్ దొడ్డి, నక్కలమిట్ట, బోడబండ ,చెన్నా పురం ,దేవిబెట్ట ,కోటేకల్ , మల్కపురం ,బసాపురం గ్రామాలు తో పాటు పెద్దకడుబూరు మండలం రాగిమాన్ దొడ్డి, గంగుల పాడు గ్రామాల విద్యార్థులు ఎమ్మిగనూరు కు వెళ్ళి చదువుతున్నారు .ఇక్కడే కాలేజీ, హైస్కూల్,హాస్టల్ ఏర్పాటు చేస్తే చదువుకోవడానికి వీలు ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ సిరి, డిఈఓ ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థులు కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు.

# సుప్రియకు నివాళులు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిలు అమెరికాలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సుప్రియ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చెందిన దారం శ్రీనివాస్ కూతురు సుప్రియ తన భర్త రంజిత్,కుమారుడితో కలిసి ఐదేళ్లుగా అమెరికాలో ఉంటూ సెయింట్ లూయిస్ లో రెస్టారెంట్ నడుపుతున్నారు.రెస్టారెంట్ మూసి మిస్సోరిలోని ఇంటికి వెడుతుండగా వెనుక నుంచి వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో కారులో ఉన్న సుప్రియ అక్కడిక్కడే మృతి చెందగా, కోదాడకు చెందిన ఆమె మిత్రురాలు గాయపడ్డారు.ఈ విషాదవార్త తెలిసిన వెంటనే రవిచంద్ర,మధు,ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం,బెల్లం వేణు తదితరులు ఖమ్మం సింహాద్రి నగర్ ఫేజ్ -1లో సుప్రియ తండ్రి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు పుట్టెడు దుఃఖంతో ఉన్న దివంగత సుప్రియ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు, పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు,ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాల్సిందిగా భగవంతున్ని ప్రార్థించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com